



https://www.sreechakranews.com

# శ్రీచక్ర







సంపుటి 10 | సంచిక 344 | కర్నూలు | బుధవారం జనవరి 14 2026

SREECHAKRA TELUGU DAILY

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# నారావారి పల్లెలో సంక్రాంతి సంబరాలు



చిత్తూరు,జనవరి13(శ్రీచక్ర) ఏపీ సీఎం చంద్రబాబు స్వగ్రామం నారావారిప్లలెలో సంక్రాంతి సంబరాలు ఘనంగా మొదలయ్యాయి. ఈ సంబరాల్లో సీఎం చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి లోకేశ్, నారా బ్రాహ్మణి, దేవాంశ్, బాలకృష్ణ సతీమణి వసుంధర, తేజస్విని, శ్రీభరత్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రజలతో కలిసి సరదాగా గడిపారు. తన నివాసం ముందున్న మైదానంలో చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన గ్రామీణ క్రీడా పోటీలను సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు స్వయంగా వీక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, పిల్లలతో ఫొటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. ఈ వేడుకల్లో నారా, నందమూరి కుటుంబాలకు చెందిన చిన్నారులు కూడా పాల్గొనడం విశేషం. సొంతూరులో పండుగ జరుపుకొంటూనే.. అటు కుటుంబ సభ్యులు, ఇటు సామాన్య ప్రజలతో సమయాన్ని గడుపుతూ.. సీఎం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజకీయ హడావుడికి దూరంగా, గ్రామీణ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు స్థానికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.నారావారిప్లలెకు చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒక్కో స్కూల్‌కు చెందిన పిల్లలతో సీఎం





చంద్రబాబు దంపతులు వేర్వేరుగా గ్రూప్ ఫొటోలు దిగారు. ఈ క్రీడల్లో నారా, నందమూరి కుటుంబ చిన్నారులు పాల్గొనడం విశేషం. వీరిలో గెలుపొందిన వారికి ఇతర పిల్లలతో సమానంగా బహుమతులు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నారా దేవాన్ష్ పలు పోటీల్లో పాల్గొని ఆకట్టుకున్నారు.పరదాల సంస్కృతికి పూర్తిగా భిన్నంగా, సొంతూరు నారావారిప్లలెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. క్రీడా పోటీల అనంతరం ఇంటికి వెళ్లే మార్గమంతా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ముఖ్యమంత్రి స్వయంగా తమ అర్జీలు స్వీకరించడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చుట్టు పక్కల జిల్లాల నుంచి ప్రత్యేకంగా తరలివచ్చిన ప్రజలు కూడా చంద్రబాబుకు అర్జీలు అందజేశారు. సమస్యలు విన్న సీఎం చంద్రబాబు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ప్రజల్లో విశ్వాసాన్ని

## ఉత్సాహంగా పాల్గొన్న చంద్రబాబు కుటుంబం

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన చంద్రబాబు




పెంచింది.గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ, ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించడం వంటి చర్యలు చంద్రబాబు ప్రజాపాలనకు నిదర్శనంగా నిలిచాయి. నారావారిప్లలెలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికంగా విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను భువనేశ్వరి, బ్రాహ్మణి పరిశీలించారు. సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ క్రీడా పోటీల్లో దేవాంశ్ పాల్గొన్నాడు. ఆయా పోటీలను సీఎం, కుటుంబసభ్యులు తిలకించారు. అనంతరం విజేతలకు చంద్రబాబు, భువనేశ్వరి బహుమతులు అందజేశారు. అంతకుముందు ప్రజల నుంచి వినతిపత్రాలను సీఎం స్వీకరించారు.

# సందడిగా నారావారిపల్లె

**పలు అభివృద్ధి పనులకు చంద్రబాబు శ్రీకారం**

**ఆటలు, రంగువల్లులతో అలరించిన పోటీలు**

**గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం**

తిరుపతి,జనవరి 13(శ్రీచక్ర) సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామం నారావారిపల్లిలో సీఎం చంద్రబాబు నాయుడు పలు ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా రంగంపేట – భీమవరం నుంచి లింగేశ్వరాలయానికి వెళ్లే తారురోడ్డును సీఎం ప్రారంభించారు. అలాగే చంద్రగిరి మండల ప్రజలకు సాగునీరు.. తిరుమల, తిరుపతికి తాగునీరు అందించేందుకు నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణ్ డ్యామ్‌కు కృష్ణా జలాలను తీసుకురావడానికి రూ.126 కోట్లతో మూలపల్లి చెరువు వద్ద శంకుస్థాపన చేశారు.స్వర్ణ నారావారిపల్లి అభివృద్ధిలో భాగంగా అధునాతన సాంకేతికతను ఉపయోగించి 4.2 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను సీఎం ప్రారంభించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ మోడల్ ప్లాంటేషన్, డ్రోన్‌ను ఉపయోగించి మందులు పిచికారీ చేయటాన్ని ప్రారంభించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నూతన భవనానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఎస్వీ యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ, రుయా ఆసుపత్రులకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. కాగా.. సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం నారావారిపల్లికి విచ్చేశారు. చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, కుమారుడు మంత్రి నారా లోకేశ్, కోడలు నారా బ్రాహ్మణి తదితర కుటుంబ సభ్యులు గ్రామస్థులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన వినోదాత్మక క్రీడలు, ముగ్గుల పోటీలు, రంగవల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలతో పాటు క్రీడా పోటీలను చంద్రబాబు దంపతులు ఆసక్తిగా తిలకించారు. పోటీలలో గెలుపొందిన చిన్నారులకు ఈ దంపతులు బహుమతులు అందజేశారు. నారావారిపల్లికి చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలు క్రీడల్లో పాల్గొన్నారు. ఒక్కో స్కూల్ పిల్లలతో వేరు వేరుగా చంద్రబాబు దంపతులు గ్రూప్ ఫొటో తీసుకున్నారు . అందరితో పాటు నారా, నందమూరి కుటుంబాలకు చెందిన పిల్లలు గ్రామీణ క్రీడల్లో పాల్గొన్నారు. వీరిలో గెలుపొందిన వారికి అందరితో పాటు బహుమతుల ప్రదానం చేశారు. చంద్రబాబు ఇంటి ముందర ఉన్న గ్రౌండ్లో పోటీలు నిర్వహించి.. బహుమతులు అందజేశారు.

ముఖ్యంగా సీఎం మనవడు నారా దేవాన్ష్ తన స్నేహితులతో కలిసి వివిధ గ్రామీణ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని అందరినీ మురిపించాడు. క్రీడా పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు ఇచ్చిన అనంతరం.. ఇంటికి వెళ్లే క్రమంలో దారి పొడవునా అర్జీలు స్వీకరించారు. ముఖ్యమంత్రికి అర్జీలు ఇవ్వడం కోసం పొరుగు జిల్లాల నుంచి ప్రజలు తరలివచ్చారు. అర్జీలు స్వీకరించడమే కాకుండా పరిష్కారం కోసం అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమాలతో నారావారిప్లలెలో సంక్రాంతి సంబరాలు మరింత ఉత్సాహంగా మారాయి. గ్రామ ప్రజలు కూడా ఉత్సవాల్లో పాల్గొన్నారు. చంద్రబాబు కుటుంబం వారితో కలసి ముచ్చటించారు.

# ప్రారంభానికి సిద్ధంగా ప్రధాని కార్యాలయం

**సర్వాంగ సుందరంగా రూపు దిద్దుకున్న కొత్త ఆఫీస్**

**సేవాతీర్థ్‌లోకి త్వరలోనే మారనున్న మోడీ**

న్యూఢిల్లీ,జనవరి 13(శ్రీచక్ర) : ఢిల్లీలో ప్రతిష్టాత్మక సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ప్రధానమంత్రి కొత్త కార్యాలయం ప్రారంభానికి సిద్ధమైంది. రైసినా హిల్ సమీపంలో అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న ఈ భవన సముదాయంలోకి ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెలలోనే మారే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. నిర్మాణ దశలో 'ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్' గా పిలిచిన ఈ సముదాయానికి కేంద్ర ప్రభుత్వం 'సేవా తీర్థ్' అని నామకరణం చేసింది. ఈ ప్రాంగణంలో మొత్తం మూడు మెయిన్ బిల్డింగులు ఉన్నాయి. ఒకదాంట్లో ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంవో) ఉంటుంది. రెండో భవనం నుంచి కేబినెట్ సెక్రటేరియెట్ విధులు సాగుతాయి. మూడో భవనంలో జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్(ఎన్ఎస్‌సీఎస్)తో పాటు జాతీయ



భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ కార్యాలయం ఉంటుంది. కొత్త కార్యాలయంలో విదేశీ ప్రముఖులు, అతిథులతో సమావేశమయ్యేందుకు వీలుగా హై-ఎండ్ రూమ్‌లను రూపొందించారు. ఇవి అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉండటమే కాకుండా.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉన్నాయి. ముఖ్యంగా కేబినెట్ సమావేశాల కోసం ఒక హాలును సిద్ధం చేశారు. అధికారుల మధ్య సమన్వయం పెంచేందుకు 'ఓపెన్ ఫ్లోర్' మోడల్‌ను ఇక్కడ అమలుచేస్తున్నారు. కాగా.. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రధానమంత్రి కార్యాలయం సౌత్ బ్లాక్ నుంచే పనిచేస్తున్నది. తాజా మార్పుతో దశాబ్దాల చరిత్రకు తెరపడనుంది. నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్‌లలో ఉన్న హోం, ఫైనాన్స్, విదేశీ వ్యవహారాలు, రక్షణ శాఖలు ఇప్పటికే కొత్తగా నిర్మించిన 'కర్తవ్య భవన్' కు తరలివెళ్లాయి. ఖాళీ అయిన ఈ పురాతన కట్టడాలను భారీ మ్యూజియంగా మార్చనున్నారు. సేవా తీర్థ్ సమీపంలోనే ప్రధాని కొత్త నివాసం కూడా నిర్మాణం అవుతున్నది. ప్రస్తుతం 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని నివాసాన్ని కూడా అక్కడికే మార్చనున్నారు.

# భూతల దాడులకు కూడా సిద్ధం..

**ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది**


న్యూఢిల్లీ: పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలు లక్ష్యంగా గత ఏడాది చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతోందని భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా సమర్థవంతంగా తిప్పికొడతామని హెచ్చరించారు. 2026లో తొలిసారి ద్వివేది మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పాకిస్థాన్ ఎలాంటి పొరపాట్లు చేసిన ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ ఆర్మీ మోహరించిన బలగాలు భూతల దాడులు చేసేందుకు కూడా సన్నద్ధంగా ఉన్నాయని చెప్పారు.జమ్మూకశ్మీర్‌లో నౌషెరా-రాజౌరి సెక్టార్‌లో తాజాగా పాకిస్థాన్ వైపు నుంచి వచ్చిన డ్రోన్‌ల సంచారాన్ని గుర్తించడంపై మాట్లాడుతూ, ఈ అంశం మంగళవారం నాడు పాకిస్థాన్‌తో డీజీఎంఓ స్థాయిలో ప్రస్తావనకు వచ్చిందని, పాక్‌ను కంట్రోల్‌లో ఉండాల్సిందిగా చెప్పామని అన్నారు. ఎలాంటి పరిస్థితులైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షిపణి, రాకెట్ ఫోర్స్‌ను ఇండియన్ ఆర్మీ సిద్ధం చేస్తోందన్నారు. జమ్మూకశ్మీర్‌లో జనవరి 10న సుమారు ఆరు డ్రోన్‌లు, జనవరి 11,12 తేదీల్లో రెండు నుంచి మూడు డ్రోన్‌లు కనిపించాయని చెప్పారు. అవి చాలా చిన్న డ్రోన్‌లని, లైట్లు వెలుగుతూ తక్కువ ఎత్తులో ఎగురుతున్నాయని, డిఫెన్సివ్ డ్రోన్‌లు కావచ్చని అన్నారు.జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగా ఉన్నా ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పరిస్థితులు స్థిరంగా ఉన్నాయని ద్వివేది చెప్పారు.



# అమరావతి అభివృద్ధిలో మరో కీలక అడుగు..

## కొత్త పనులకు గ్రీన్ సిగ్నల్

అమరావతి, జనవరి13(శ్రీచక్ర) అమరావతిలో పలు ప్రాజెక్టులకు ల్యాండ్ పూలింగ్ జరుగుతోందని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. అమరావతి మండలంలోని 3 గ్రామాల్లో మొదటి రోజే 1000 ఎకరాలు పూలింగ్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. అంటే మూడు గ్రామాల్లో 25 శాతం ల్యాండ్ పూలింగ్ పూర్తైందని చెప్పుకొచ్చారు. అమరావతి మండలం కర్లపూడిలో మంగళవారం రోడ్డు పనులకు మంత్రి నారాయణ, ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. నిన్న ల్యాండ్ పూలింగ్ ప్రారంభానికి వెళ్లిన మంత్రిని రోడ్డు వేయాలని రైతులు కోరారు. రైతులు అడిగిన వెంటనే రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయించి.. కాంట్రాక్ట్ సంస్థకు



పనులు అప్పగించారు. కర్లపూడి నుంచి అనంతవరం వరకు.. 2.9 కిలోమీటర్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వారం రోజుల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. స్పోర్ట్స్ సిటీ అవసరం.. భూములిచ్చిన రైతులను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యే ప్రవీణ్ దగ్గరుండి రైతులను ఒప్పిస్తున్నారని తెలిపారు. అమరావతి అభివృద్ధి జరగాలంటే ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ అవసరమని చెప్పుకొచ్చారు. నెల రోజుల్లోగా 80 శాతం భూమి ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటానని ఎమ్మెల్యే ప్రవీణ్ చెప్పారని అన్నారు. 80 శాతం పూలింగ్ పూర్తి కాగానే మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసి, టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. రైతులకు ఇచ్చే ప్లాట్‌లలో ముందుగా రెండు వరుసల రోడ్డు పూర్తి చేస్తామని తెలిపారు.

# ఏపీ ఎక్సైజ్ పాలసీలో కీలక మార్పులు.. వారికి పండగే

అమరావతి, జనవరి 13(శ్రీచక్ర) : ఏపీ ఎక్సైజ్ పాలసీలోరాష్ట్ర ప్రభుత్వం (ంఖ ఉనీలబి) పలు ముఖ్యమైన మార్పులు చేసింది. బార్ల వ్యాపారులకు ఊరటనిచ్చేలా బార్లపై విధించిన అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్(ంఖీఇ)ను పూర్తిగా రద్దు చేసింది. 2019 నవంబర్ నుంచి బార్లపై ఉన్న ప్రత్యేక ంఖీఇని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది సర్కార్. ఈ మేరకు మంగళవారం.. ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా.. జీఓ ఎంఎస్ నంబర్ 24ను జారీ చేశారు.

ప్రధాన మార్పులు ఇవే..ఇకపై రిటైల్ షాపులు, బార్ల మధ్య ఒకే మద్యానికి రెండు ధరలు ఉండవు. ధరల్లో సమానత్వం పునరుద్ధరణ.

డిపోల నుంచి బార్లకు సరఫరా చేసే ఐఎంఎఫ్ఎల్(ఎఓఈఒ), ఎఫ్ఎల్(ఈఒ)పై అదనపు పన్ను విధింపు ఉండకూడదని ఆదేశం.

ఎక్సైజ్ చట్టాల ప్రకారం కొత్త నోటిఫికేషన్ జారీ.2025 బార్ లైసెన్స్ నిబంధనల్లో సవరణలు చేస్తూ నిర్ణయం.ఈ నిర్ణయం బార్ల వ్యాపారులకు పెద్ద ఊరటగా మారనుంది. ఇలాంటి మార్పులతో బార్ల వ్యాపారులకు గణనీయంగా ఖర్చులు తగ్గే అవకాశం ఉంది. డైరెక్టర్ ఆఫ్ ఎక్సైజ్, డిస్టిలరీస్ కమిషనర్, ంఖూఃఅఒ అధికారులు ఈ మార్పుల అమలుకు బాధ్యత వహించనున్నారు. ఈ ఉత్తర్వులు నేటి నుంచి(2026 జనవరి 13) నుంచి అమలులోకి వస్తాయి. గతంలో బార్లకు రిటైల్ షాపుల కంటే ఎక్కువ ధరకు మద్యం సరఫరా అవుతుండటం వల్ల వ్యాపారంలో ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితి తలెత్తేది.

# సంపాదకీయం

## రూపాయి బలహీనత వెనుక వ్యూహం

భారత రూపాయి విలువ రోజురోజుకూ పడిపోతోంది. ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఒక డాలర్‌తో పోలిస్తే రూ. 90 మార్కును దాటింది. దీంతో దేశంలో ద్రవ్యోల్బణం భయాలు పెరిగాయి. సామాన్యుడిపై ఆర్థిక ఒత్తిడి పెరుగుతుంది. కానీ ఈ పతనం వెనుక ఆర్బీఐ ఒక గొప్ప వ్యూహాత్మక ప్రణాళిక దాగి ఉంది. అమెరికా భారీ టారిఫ్‌లను ఎదుర్కోవడానికి దేశీయ ఆర్థిక వృద్ధిని కాపాడటానికి మానిటరీ పాలసీని రూపాయిని ఆయుధంగా మార్చారు.రూపాయి 90కి చేరడం కేవలం పతనం కాదు, ఆర్థిక పోరాటంలో భాగమే. అమెరికా ట్రంప్ పరిపాలన భారత దిగుమతులపై 25?60% టారిఫ్‌లు విధించడంతో దేశీయ పరిశ్రమలు ఒత్తిడిలో పడ్డాయి. దీంతో ఆర్బీఐ రేట్ కట్‌లు, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచి రూపాయి విలువను కొంత బలహీనపరచడం ద్వారా ఎగుమతులకు పోటీశక్తి పెంచింది. దీంతో టెక్స్‌టైల్స్, ఫార్మా, ఐటీ రంగాలు ప్రయోజనం పొందాయి.అమెరికా భారత ఉత్పత్తులపై టారిఫ్‌లు పెంచడంతో దిగుమతుల ఖర్చు రూ. 50 వేల కోట్లు పెరిగింది. రూపాయి 85 నుంచి 90కి చేరడంతో భారత ఎగుమతులు 8?10% పోటీశక్తి పొందాయి. ఎంఎస్‌ఎంఈలు, చిన్న పరిశ్రమలు అమెరికా మార్కెట్‌లో ధరల పోటీలో ముందుకు వచ్చాయి. ఆర్బీఐ ఫారిన్ ఎక్స్?చంజ్ రిజర్వులను 650 బిలియన్ డాలర్లకు చేర్చి మార్కెట్ స్థిరత్వం కాపాడిందిఆర్బీఐ రెపో రేట్‌ను 6.25%కి తగ్గించి రుణాల ఖర్చును తగ్గించింది. ద్రవ్యోల్బణం 4.5%లో ఉంచి ఆర్థిక వృద్ధిని 7%కి చేర్చారు. రూపాయి బలహీనత వల్ల ఇంపోర్టెడ్ ఇన్‌ఫ్లేషన్ పెరిగినా, దేశీయ ఉత్పత్తులపై ఆధారపడటం పెరిగింది. పీఎల్‌ఐ స్కీమ్‌లు, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాలు ఈ వ్యూహానికి మద్దతుగా నిలిచాయి.రూపాయి వ్యూహం వల్ల భారత్ యూరోప్, ఆఫ్రికా మార్కెట్‌ల వైపు మళ్లింది. అమెరికా టారిఫ్‌ల ప్రభావం 40%కి తగ్గింది. పీఎల్‌ఐ స్కీమ్‌ల కింద మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 25% పెరిగాయి. 2026 చివరిలో రూపాయి 88?89 పరిధిలో స్థిరపడి జీడీపీ 7.5% వృద్ధి సాధిస్తుందని అంచనా. భారత్ పెట్రోల్, ఫోన్లు, యంత్రాలు వంటి చాలా వస్తువులను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇవి ఎగుమతుల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. డాలర్ ప్రపంచంలోనే పెద్ద కరెన్సీ. కాబట్టి అన్ని దిగుమతులకు డాలర్‌లోనే డీల్ ఉంటుంది. రూపాయి తగ్గితే, దిగుమతి ధర పెరుగుతుంది. దీన్ని 'ఇంపోర్టెడ్ ఇన్‌ఫ్లేషన్' అంటారు. దీని వల్ల ధరలు పెరిగి ఆర్థిక వ్యవస్థపై చెడు ప్రభావం పడుతుందిరూపాయి బలహీన పడితే ఎగుమతులు చేసే కంపెనీలకు ప్రయోజనం ఉంటుంది. ఒకవేళ బలపడితే దిగుమతులు చేసేవారికి ప్రయోజనం ఉంటుంది. ప్రస్తుతం రూపాయి భారీగా పడిపోతోంది కాబట్టి డాలర్ రెవెన్యూ పొందే కంపెనీలకు ప్రయోజనం ఉంటుంది. ముఖ్యంగా 5 పెద్ద కంపెనీలకు లాభం ఉంటుంది. వీటి వివరాలు ఇప్పుడు చూద్దాం.ఐటీ కంపెనీలు రూపాయి తగ్గడం వల్ల మంచి లాభం పొందతాయి. ఎందుకంటే వాళ్ల ఆదాయం ఎక్కువగా డాలర్‌లోనే వస్తుంది. ఇన్ఫోసిస్‌కి అమెరికా నుంచి 22 బిలియన్ డాలర్ల ఆదాయం వస్తుంది. కంపెనీ మొత్తం ఆదాయంలో ఇదే 60 శాతం ఉంటుంది. అయితే క్లయింట్లకు కొంచెం డిస్కౌంట్ ఇవ్వాల్సి వస్తుంది. అయినా, మిగిలిన లాభం ఆపరేటింగ్ మార్జిన్‌లో కనిపిస్తుంది. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయంలో 31 శాతం, సుమారు 2 బిలియన్ డాలర్లు జూ నుంచే వచ్చింది. అక్కడి మార్కెట్ ధరలు రెవెన్యూకి చాలా కీలకం. జెనరిక్ మెడిసిన్ లో ధరల ఒత్తిడి ఉంది. కానీ స్పెషాలిటీ డ్రగ్స్ (ప్రత్యేక మందులు) సెగ్మెంట్‌ను కంపెనీ పెంచుకుంటోంది. జూలో స్పెషాలిటీ మందులకు పెద్ద మార్కెట్. కాబట్టి రూపాయి తగ్గడం ఈ కంపెనీకి మంచిది. 2025 ఆర్థిక సంవత్సరంలో జాగ్వార్ ల్యాండ్ రోవర్ ఆదాయంలో 23 శాతం అమెరికా నుంచే వచ్చింది. అమెరికా అదనపు టారిఫ్‌లు కంపెనీకి ఇబ్బంది కలిగించాయి. త్రైమాసిక ఫలితాల్లోనూ ఈ ప్రభావం కన్పించింది. అయితే భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం ఓకే అయితే టారిఫ్‌లు తగ్గి, ఏఒఖీకి మంచి రెవెన్యూ వస్తుంది. రూపాయి తగ్గడం వల్ల ఎగుమతుల ఖర్చు తగ్గుతుంది. అలాగే కంపెనీ మార్కెట్ పెరుగుతుంది.రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగుమతులు కూడా చేస్తుంది. పెట్రోకెమికల్స్, రిఫైనింగ్ వ్యాపారంలో అమెరికా, యూరప్‌కు వస్తువులు అమ్ముతుంది. రూపాయి తగ్గడం వల్ల డాలర్ ఆదాయం ఎక్కువ అవుతుంది. అయితే ఈ కంపెనీ దిగుమతులు కూడా ఎక్కువే ఉన్నాయి. ముఖ్యంగా క్రూడ్ ఆయిల్ ను ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది. పూర్తిగా లాభం కాకపోయినా, ఎగుమతుల ద్వారా కొంత ప్రయోజనం పొందుతుంది.స్టీల్, మెటల్స్ ఎగుమతులకు రూపాయి తగ్గడం వల్ల ప్రయోజనం ఉంటుంది. విదేశాలకు స్టీల్ అమ్మేటప్పుడు డాలర్‌లో ఎక్కువ రూపాయిలు వస్తాయి. టాటా స్టీల్ అమెరికా, యూరప్ మార్కెట్లలో బలంగా ఉంది. గ్లోబల్ స్టీల్ డిమాండ్ బాగుంటే కంపెనీ ఎక్కువ ప్రయోజనం పొందుతుంది.మొత్తంగా ఆర్బీ రూపాయిని ఆయుధంగా మార్చి అమెరికా టారిఫ్ యుద్ధంలో భారత్ విజయం సాధించింది. సామాన్యుడికి తాత్కాలిక ఒత్తిడి ఉన్నా, దీర్ఘకాలంలో ఆర్థిక స్థిరత్వం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

# మోటార్ బైకుల దొంగ అరెస్ట్

## మోటార్ బైకుల స్వాధీనం :3 పట్టణ సీఐ శేషయ్య



కర్నూలు, జనవరి 13 (శ్రీచక్ర): మోటార్ బైకుల దొంగను అరెస్ట్ చేసి అతని నుండి 10 మోటార్ బైకులు స్వాధీనం చేసుకున్నట్లు కర్నూలు 3 వ పట్టణ సీఐ శేషయ్య తెలిపారు. మంగళవారం స్టేషన్లో దొంగ వివరాలు వెల్లడించిన సీఐ తెలిపారు. కోడుమూర్ మండలము ప్యాలకుర్తి గ్రామము లద్దగిరి అలీం బాష విచారణలో తేలిందన్నారు. కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో పార్క్ చేసి ఉన్న ఒఖ4ూఇూ0660 (జనితిఇనీతిని ఓనీబినీతీఇఎఇశ్రీవ) నెంబర్ గల మోటార్ సైకిల్ ను గత నెల అనగా డిసెంబర్ నెల 03వ తేదీన సాయంత్రము సుమారు 18.45 గంటలప్పుడు ఫిర్యాది 0. రాజు వారి బంధువులు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నందుకు వారిని చూడడానికి వచ్చి తన మోటార్ సైకిల్ ను కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెయిన్ గేట్ ఔనీ.4 వద్ద వున్న పార్కింగ్ ప్రదేశంలో పార్క్ చేసి తిరిగి బయటికి వచ్చి చూడగా, ఎవరో దొంగ వారి మోటార్ సైకిల్ ను దొంగిలించుకొని వెళ్ళినాడని ఫిర్యాదుకు గాను కర్నూల్ 3 టౌన్ ఖ.ూ అతీ.ఔనీ.505/2025 ఒ/ూవఇ.303(2) ః౧ూ (ఓనీబినీతీఇఎఇశ్రీవ ఒష్ట్రవటబి) . ఈ మధ్య కాలములో కర్నూలు ప్రభుత్వ హాస్పిటల్ నందు మోటార్ సైకిల్స్ ఎక్కువ గా పోతున్నాయి అని దానిపై ప్రత్యేక శ్రద్ద వహించి మోటార్ సైకిల్స్ రికవరీ చేయాలని కర్నూలు జిల్లా ూఖ గారి ఉత్తర్వుల మేరకు. ఐఎఖీఔూఒ ూఆఖూ గారి ఆద్వర్యములో, కర్నూలు 3 టౌన్ అఎ గారు తన సిబ్బందిని ప్రత్యేక టీమ్ లుగా ఏర్పరచి, ముద్దాయిల కోసం వెతకగా, ఈ రోజు అనగా 13.01.2026వ తేదీన మధ్యాహ్నం 01.30 గంటకు కర్నూల్ టౌన్ నంద్యాల చెక్ పోస్ట్, అరుంధతి నగర్ లో గల టైల్స్ ఫ్యాక్టరీ వెనుకాల వున్న కంప చెట్ల వద్ద పై కనబర్చిన ముద్దాయి ఉండగా, అతనిని సి.ఐ గారు. వారి సిబ్బంది ఎస్.ఐ మరియు సిబ్బంది అరెస్టు చేసి అతని వద్ద నుండి పై తెలిపిన ముద్దాయి నుండి మొత్తము 11 మోటార్ సైకిళ్ళు, అందులో కర్నూల్ 3 టౌన్ పోలీసు స్టేషన్ లో నమోదు కాబడిన 03 కేసుల నందు ముద్దాయిగా వున్నాడు. మిగతా మోటార్ సైకిళ్ళ వివరాలు తెలియాల్సివుంది. (మొత్తము రికవరీ చేసిన మోటార్ సైకిళ్ళ ఖరీదు సుమారు 10,35,000/–) రికవరీలో పాల్గొన్న కర్నూలు 3 టౌన్ ఎస్.ఐ శ్రీనివాసులు, ఎస్.ఐ ఆశ లత, ఎస్.ఐ పీరయ్య, ఎస్.ఐ బాల నరసింహులు మరియు వారి సిబ్బంది చెంచన్న, సుంకన్న, సంతోష్ కుమార్, చంద్రబాబు నాయుడు, జి.ఎస్. ముజఫర్ రహిమాన్ మరియు బి పాండు నాయక్ లను ూఖ అభినందించారు.

## శ్రీ యోగి వేమన జయంతి రాష్ట్ర ప్రభుత్వం అధికారిక నిర్వహణ పట్ల ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం హర్షం




కర్నూలు, జనవరి 13 (శ్రీచక్ర): ఈ నెల 19వ తేదీన ప్రజా కవి, సహజ కవి, తాత్వికుడు శ్రీ యోగి వేమన జయంతిని ఈ సంవత్సరం నుండి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక క్యాలెండర్లో ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిర్రు ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నగరంలోని జిల్లా కార్యాలయంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు బిర్రు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, శ్రీ యోగి వేమన జయంతిని జనవరి 19 న అధికారికంగా రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేసి, జనవరి 19న అన్ని జిల్లాల్లో శ్రీ యోగి వేమన జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. శ్రీ యోగి వేమన తత్వం తెలియని తెలుగువారు ప్రపంచంలో ఎవరూ లేరని,సామాన్య ప్రజలకు సులభమైన పద్యాల ద్వారా సమాజానికి జీవన మార్గదర్శనం చేసిన మహనీయుడు యోగి వేమన అని కొనియాడారు. అటువంటి మహనీయుడి జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించడం పట్ల అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలలో మంత్రులు, ఎమ్మెల్యేలకు ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం తరపున విజ్ఞప్తి చేయడం జరిగిందని,దీనికి అనుగుణంగా రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమన్వయంతో ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని బిర్రు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో శ్రీ యోగి వేమన తత్వం రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లేందుకు మార్గం సుగమమైందని అన్నారు. ఈ సమావేశంలో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీధర్ రెడ్డి, నాయకులు బురుజు రామక్రిష్ణ రెడ్డి, తూముకుంట ప్రతాపరెడ్డి, సిద్ధం రాజారెడ్డి, రజనీకాంత్ రెడ్డి, చల్లా శేషు రెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, సురేష్ రెడ్డి, హర్ష రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శ్రీ యోగి వేమన జయంతిని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న ఈ చారిత్రక నిర్ణయానికి ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం కృతజ్ఞతలు తెలిపింది.

## టిడ్కో గృహాలను అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలతో సిద్ధం చేసి లబ్ధిదారులకు అందిస్తున్నాం

### పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టి. జి భరత్





కర్నూలు, జనవరి 13 (శ్రీచక్ర): టిడ్కో గృహాలను అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలతో సిద్ధం చేసి లబ్ధిదారులకు అందిస్తున్నాం అని, పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. మంగళవారం కర్నూలు నగర శివారులో జగన్నాథ గట్టు వద్ద టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ పాల్గొని 95 మంది లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...టిడ్కో గృహాలను అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలతో సిద్ధం చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఫిబ్రవరి నెలలో మరో 500 మందికి టిడ్కో గృహాలను అందజేయనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. టిడ్కో సము దాయం వద్ద విద్యుత్, త్రాగునీరు, ఏర్పాటు చేశామని, త్వరలో బస్సు సౌకర్యం, పోలీస్ భద్రత వంటి అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తామ న్నారు. గృహాలు పొందిన లబ్ధిదారులు వెంటనే అక్కడ నివాసం ప్రారంభించాలని, అలా నివాసం ఉంటే మరింత మంది ప్రజలు ముందుకు వచ్చి అక్కడ స్థిరపడేందుకు అవకాశం ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి విజనరీ నాయకత్వంలోనే ఈ అభివృద్ధి సాధ్యమైందని, గత ప్రభుత్వం టిడ్కో గృహాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి విమర్శించారు. టిడ్కో గృహాల సమీపంలోనే ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్ ఉండటంతో, ఈ ప్రాంత వాసులకు రానున్న రోజుల్లో విస్తృతంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. అలాగే టిడ్కో గృహాల ఎదురుగా స్టేడియం నిర్మాణం చేపడుతున్నామని, రాబోయే కాలంలో ఈ టిడ్కో ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగానే టిడ్కో గృహాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి టీజీ భరత్ గారు తెలిపారు.

## మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం,



ఎమ్మిగనూరు, జనవరి, 13 (శ్రీ చక్ర): –మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి వీబీ – జీ – రామ్ – జీ పేరుతో బిల్లును లోక్ సభ లో ప్రవేశపెట్టి ఈ బిల్లును ఏకాంతంగా ఆమోదించుకున్నారు. రాజ్యసభ సభ్యుల బలం ఉండడంతో బిల్లును ఏకాంతంగా ప్రవేశ పెట్టి ప్రతిపక్షాల తీర్మానం లేకుండా నేరుగా బిల్లును ఆమోదింప చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ పథకానికి గాంధీజీ పేరును తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని గాంధీజీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం తో పాటు ధర్నా నిర్వహించారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ కాసిం వలి, మాట్లాడుతూ ఈ బిల్లు ద్వారా రాష్ట్ర ప్రజల హక్కులను కాలరాస్తూ, హరిస్తూ, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ కేంద్రంలోని బి జే పి ప్రభుత్వం జాతిపిత మహాత్మాగాంధీ పట్ల చూపిస్తున్న వివక్షను,ద్వేషాన్ని ఖండించి గాంధీ, నెహ్రూ ల ఆనవాళ్ళు లేకుండా చేయాలని బిజెపి కుట్ర చేస్తుందని తెలిపారు. సూర్యచంద్రులు ఉన్నంతకాలం గాంధీ, నెహ్రూ లు దేశ ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారని చెప్పి,తక్షణమే ఈ బిల్లును రద్దు చేసి పాత పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై వరుసుగా ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరేష్ యాదవ్,నాగలదిన్నె షబ్బీర్, నరసప్ప, గోనెగండ్ల కసిం, పెద్ద మరి వీడు ముస్తఫా, జైపాల్, శేషాద్రి, లోకేష్,రఫిక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మార్క్ ఫ్రెడ్ ద్వారా కందులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ,



ఎమ్మిగనూరు, జనవరి, 13 (శ్రీ చక్ర): – ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డును ఎమ్మెల్యే బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (ఏపీ మార్కఫెడ్)ఆధ్వర్యంలో, కర్నూలు డీసీఎంఎస్ అధికారులు నిర్వహించిన నాఫెడ్ రైతుల సేవ కేంద్రాల ద్వారా కందులను కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు న్యాయమైన మద్దతు ధర లభించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు అభినందనీయమని తెలిపారు. అన్నదాతలు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. రైతులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల నుండే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. దీనివల్ల రైతుల ఆదాయం కూడా పెంచడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీలు, పంటల బీమా, మద్దతు ధర కొనుగోళ్లు వంటి పథకాల ద్వారా రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఎనలేని కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు, డీసీఎంఎస్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక టిడిపి నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## సీఎం నారా చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే ఆదిమూలం సంక్రాంతి శుభాకాంక్షలు

వరదయ్యపాలెం జనవరి 13(శ్రీ చక్ర)మంత్రి నారా లోకేష్ కీ ఎమ్మెల్యే ఆదిమూలం సంక్రాంతి శుభాకాంక్షలుముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతిని పురస్కరించుకొని మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారి పల్లెకు కు చేరుకన్నారు. ఈ క్రమంలో నారావారి పల్లె హెలిప్యాడ్ వద్ద వేచి ఉన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలుసుకొని స్వాగతం పలికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నీ ఎమ్మెల్యే ఆదిమూలం మర్యాద పూర్వకంగా కలుసుకొని బోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నీ ఆప్యాయం గా పలకరించడం గమనార్హం.

శ్రీచక్ర

బుధవారం జనవరి 14 2026

# జిల్లాలో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో మరింత పురోగతి తీసుకొని రావాలి:జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి



కర్నూలు, జనవరి 13 (శ్రీచక్ర): రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ (ప్రజల అభిప్రాయం) విషయానికి చాలా ప్రాధాన్యత ఇస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అంశంలో మరింత పురోగతి తీసుకొని రావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి తెలిపారు..మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అంశం పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కి సంబంధించి ఆర్ ఓ ఆర్ కేసులలో, ఎఫ్ లైన్ పిటిషన్ లలో ప్రొసీజర్ ను పాటించి ప్రజల నుండి మంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని రావాలని కలెక్టర్ కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీఓ లను ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలలో వెంటనే పరిష్కరించే సమస్యలు ఉంటే ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని కలెక్టర్ కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. జనవరి 27 వ తేదీ నాటికి రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలను పరిష్కరించాలన్నారు. పెన్షన్ పంపిణీ లో ప్రజల నుండి సానుకూల స్పందన బాగుందని మరింత సానుకూల స్పందన సాధించేందుకు కృషిచేయాలని కలెక్టర్ డిఆర్డిఏ పిడి ని ఆదేశించారు.. దీపం 2 పథకం కు సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్ ఫీడ్ బ్యాక్ లో జిల్లా పురోగతి వెనుకబడి ఉందని, ఈ అంశంలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ డిఎస్ఓ ను ఆదేశించారు.. బస్ స్టేషన్ లో నీటి సౌకర్యం, పారిశుధ్యం, టాయిలెట్స్ శుభ్రంగా ఉంచి పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ఎమ్ ను ఆదేశించారు.. అన్ని పంచాయతీ లలో ఇంటి ఇంటికి వెళ్లి పారిశుధ్యం సిబ్బంది చెత్త సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు.. వైద్యులు అందుబాటులో ఉండాలని, మందులకు బయటి పంపకుండా అన్నీ అందుబాటులో పెట్టుకోవాలని, పారిశుధ్యం పనులు సక్రమంగా జరగాలని, స్టాఫ్ నర్స్, ఇతర ఏ సిబ్బంది కూడా పేషెంట్ వద్ద నుండి డబ్బులు వసూలు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని తద్వారా ప్రజల నుండి సానుకూల స్పందన మరింత పెరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ డిఎంహెచ్ఓ ను ఆదేశించారు..ఇరిగేషన్ శాఖ కూడా పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో పురోగతి తీసుకొని రావాలన్నారు.. వసతి గృహాలలో పారిశుధ్యం, నీటి సౌకర్యం, వార్డెన్ పని తీరు మెరుగుపరిచి పురోగతి కనపర్చాలని బీసీ, మైనారిటీ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.. విద్యాశాఖ కూడా వారికి సంబంధించిన అంశాల్లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, ఐసిడిఎస్ పిడి విజయ, డి పి ఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..

# ముగ్గుల్లో దైవత్వాన్ని చూపించిన మహిళలు సీనియర్ డా.శంకర్ శర్మ



కర్నూలు, జనవరి 13 (శ్రీచక్ర): కర్నూలులో సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. సీపీఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఏపీ మహిళా సమఖ్య ఆధ్వర్యంలో దేవనగర్ లో మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. సంక్రాంతి పండుగ విశిష్టతను డాక్టర్. శంకర్ శర్మ వివరించారు. సంక్రాంతి పండుగను ప్రత్యేకంగా రైతులు, మహిళలు సంతోషంగా జరుపుకుంటారన్నారు. కొస్తా ఆంధ్ర లో సంక్రాంతి పండుగ వేడుకలు ఎంతో ఘనంగా జరుపుకుంటారని హైదరాబాద్ నగరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారందరూ సొంత ఊర్లకు వెళుతారని తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో సైతం సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. ముగ్గుల పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులు సంప్రదాయానికి ప్రతీకగా నిలిచాయన్నారు. ముగ్గుల్లో దైవత్వాన్ని చూపించిన మహిళలను డాక్టర్. శంకర్ శర్మ ప్రత్యేకంగా అభినందించారు. అందరూ కలిసి ఒకే చోటు ముగ్గులు వేయడం వల్ల కాలనీవాసుల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల మనదేశ నాగరికత, సంస్కృతి ని కాపాడుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు మునెప్ప, జగన్నాథం, రామకృష్ణ రెడ్డి, శ్రీనివాసులు, శ్రావణి,భారతి,భీసన్న, నాగరాజు, సోమన్న, అశోక్, రమేష్, శ్రీకాంత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాక్టికల్ పరీక్షలను కట్టుదిట్టంగా జరపాలి

## విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి :జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి





కర్నూలు , జనవరి 13 (శ్రీచక్ర): జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల ను అన్ని సౌకర్యాలు కల్పించి , కట్టుదిట్టంగా జరపాలని జిల్లా కలెక్టర్ ఇంటర్మీడియేట్ పరీక్షల సమన్వయ కమిటీ సమావేశంలో అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన కో ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రాక్టికల్ పరీక్షలకు కావలసిన ఉపకరణాలు , కెమికల్స్ అన్నీ ఉండాలని , పరీక్షల నిర్వహణ గదులు పరిశుభ్రంగా ఉండాలని , ఎటువంటి ఇతర సామాన్లు పరీక్ష గదులలో ఉండరాదని , గాలి - వెలుతురు బాగా ప్రసరించేలాగా ఏర్పాటు చేయాలని , విద్యార్థులకు అన్ని సౌకర్యంలు ఉండాలని , వారి ఏకాగ్రతకు భంగం కలగకుండా చర్యలు ఉండాలని , సెల్ ఫోన్లను అనుమతించరాదని , పరీక్షలను కట్టుదిట్టంగా ఎటువంటి సంఘటనలు జరగకుండా నిర్వహించాలని , పరీక్ష కేంద్రాలలో సౌకర్యాలు సరిగా లేకుంటే చర్యలు తీసుకుంటామని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్ఐవో లాలెప్ప మాట్లాడుతూ ప్రాక్టికల్ పరీక్షలను 3 విడతలుగా జనరల్ విద్యార్థులు 20 మందిని చొప్పున మరియు ఒకేషనల్ విద్యార్థులను 40 మంది చొప్పున నిర్వహించడం జరుగుతుందని , పరీక్షలు జనవరి 27 నుండి మొదలైతాయని మొత్తం 21,150 మంది పరీక్షలకు హాజరవుతారని , జిల్లా మొత్తంగా 100 పరీక్షా కేంద్రాలు ఉంటాయని , సీసీటీవీ ల కెమెరాలు , ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణలో మరియు పోలీసుల సహకారం తో 144 సెక్షన్ విధించి పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సమావేశానికి ఆర్ఐఓ లాలెప్ప , అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ గోవింద నాయక్ , అడిషనల్ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి , జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ ఉమా, ట్రాన్స్కో డిఇ భాస్కర్ , సమగ్ర శిక్ష అభియాన్ నుండి సుహాసిని , సోషల్ వెల్ఫేర్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి , జిల్లా ఒకేషనల్ అధికారి సురేష్ బాబు , ఆర్టీసీ తరపున డిపో మేనేజర్ సుధారాణి , త్రీటౌన్ సీఐ శేషయ్య , ఫ్లయింగ్ స్క్వాడ్ కు చెందిన ప్రిన్సిపాల్ లు , లెక్చరర్ లు,డిస్ట్రిక్ట్ ఎక్సమినేషన్ కమిటీ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల భద్రతకు ప్రాధాన్యం

## కార్మికులకు 21 రకాల పనిముట్ల అందజేత

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





కర్నూలు, జనవరి 13 (శ్రీచక్ర): నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణతో పాటు పారిశుధ్య కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, వారి ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం బి.క్యాంపు శానిటేషన్ స్టోర్ వద్ద రూ.82 లక్షల వ్యయంతో పారిశుధ్య కార్మికులకు అవసరమైన 21 రకాల రక్షణ సామగ్రి, పనిముట్లను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రత కోసం పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ కఠిన పరిస్థితుల్లో శ్రమిస్తున్నారని, వారి భద్రత, ఆరోగ్య రక్షణ నగరపాలక సంస్థకు అత్యంత ముఖ్యమని కమిషనర్ పేర్కొన్నారు. సరైన పనిముట్లు, రక్షణ సామగ్రి అందుబాటులో ఉంటే పని సామర్థ్యం పెరుగుతుందని, వ్యాధుల నివారణతో పాటు నగరంలో పరిశుభ్రత ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని అన్నారు. రూ.82 లక్షలతో 21 రకాల పనిముట్లు కొనుగోలు చేసి కార్మికులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. 49 పుష్ కార్ట్‌లు, ఎప్రాన్‌లు, మాస్కులు, చేతి గ్లౌజులు, రెయిన్ కోట్లు, చెత్త డబ్బాలు, టబ్‌లు, గడ్డ పారలు, చిన్న సైజు ఇనుప రేకులు, రేకు బొంగులు, పిక్ యాక్స్, కొడవళ్లు, సాలికలు, ట్రాక్టర్ కప్పేందుకు నెట్లు, పెద్ద సైజు పంజాలు, గొడ్డళ్లు, టాయిలెట్ బ్రష్‌లు, నాఫ్తలిన్ బంతులు వంటి మొత్తం 21 రకాల పనిముట్లు కలిపి 39,809 పనిముట్లు పారిశుధ్య కార్మికులకు అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతతో పాటు ఆరోగ్య సంరక్షణ ముఖ్యమే: మంత్రి టీజీ భరత్





కర్నూలు, జనవరి 13 (శ్రీచక్ర): రహదారి భద్రతతో పాటు ఆరోగ్య సంరక్షణ చాలా ముఖ్యమని అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్. 37వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రవాణా శాఖ కర్నూలు జిల్లా మరియు కిమ్స్ హాస్పిటల్ కర్నూలు సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి, కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ వయస్సు రీత్యా ప్రతీ ఒక్కరూ కూడా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు సామాన్య ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఇలాంటి మోగా వైద్య శిబిరం చేయడానికి ముందకు వచ్చిన కిమ్స్ హాస్పిటల్స్ ని అభినందించారు. కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలుకు చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా. మనోజ్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. జి. సందీప్ కుమార్, స్పైన్ సర్జన్ డా. షేక్ మన్నన్ మాట్లాడుతూ మారుతున్న జీవన శైలిలో భాగంగా అనేక ఆరోగ్య సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి వ్యాధులను ఆదిలో గుర్తిస్తే చికిత్సలతో నయం చేయవచ్చన్నారు. ముఖ్యంగా రావాణ శాఖలో పోలీసులు చాలా సమయం రోడ్లపై ఎక్కువ సమయం కేటాయిస్తారు. కాబట్టి వారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉప రవాణా కమిషనర్, కర్నూలు జిల్లా ఎస్. శాంతకుమారి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని కిమ్స్ హాస్పిటల్ మరియు రవాణా శాఖ అధికారులు తెలిపారు. దాదాపు 300 మందికి పైగా హాజరైన వారికి ఈసీజీ, 2డి ఏకో, బీపీ, షుగర్ టెస్ట్, సీరం క్రియాటినిన్ వంటి పరీక్షలను ఉచితంగా చేశారు.

# ఓర్వకల్లు రిలయన్స్ - బేవరేజెస్ క్యాంప కోకా - కోల కంపెనీ ను సందర్శించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి





ఓర్వకల్, జనవరి 13 (శ్రీచక్ర): పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లె, తిప్పాయపల్లె మరియు శకునాల గ్రామాల పరిధిలో ఉన్న రిలయన్స్ - బేవరేజెస్ (క్యాంప) కోకా - కోల కంపెనీలను మంగళవారం సందర్శించిన కాటసాని రాంభూపాల్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.పొలాలు ఇచ్చిన రైతుల కుటుంబాలలో ఉన్న నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి. స్థానికులకు ఇండస్ట్రియల్ ప్రకారం 70% ఉపాధి అవకాశాలు కల్పించాలి..అలాగే కాల్వ రైతులకు ఇచ్చిన స్థలాలలో రోడ్డు వేస్తున్నారు.. వారికి ముందు నష్టపరిహారం చెల్లించాలి.. రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా సంప్రదించకుండా పనులు చేయకూడదని, రైతులను సంప్రదించి వారి అంగీకారంతోనే పనులు మొదలుపెట్టాలని కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు అధికారులతో అన్నారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల మరియు గ్రామ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేడీసీసీ బ్యాంక్ క్యాలెండర్లు ఆవిష్కరించిన చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి

కర్నూలు, జనవరి 13 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయ భవనమునందు పి.ఐ.సి చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి 2026 నూతన సంవత్సరము బ్యాంకు క్యాలెండర్ లు ఆవిష్కరించారు. అలాగే ఆంధ్రరాష్ట్ర రైతుల పండుగ అయిన "మకర సంక్రాతి పండుగ" కానుకగా జిల్లా ప్రజానీకానికి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతనముగా "సురక్ష" డిపాజిట్ పథకమును చైర్మన్ ప్రారంభించినారు. ఈ పథకములో 555 రోజులు డిపాజిట్ చేసిన యెడల సీనియర్ సిటిజన్లకు 8.55% శాతము (ఇటటవఞబితిలవ తీజీబివ)తో 60 సంవత్సరముల లోపు వారికి 8.00% శాతము (ఇటటవఞబితిలవ తీజీబివ)తో అధిక వడ్డీని బ్యాంకు కల్పించుచున్నది. ఈ అవకాశము ఈ రోజు అనగా 13.01.2026 నుండి 12.02.2026 వరకు మాత్రమే ఉంటుందని జిల్లాలోని ఖాతాదారులు, రైతు సోదర సోదరీమణులు మరియు శ్రేయోభిలాషులు ఈ "సురక్ష" డిపాజిట్ పథకములో డిపాజిట్స్ చేసి అధిక వడ్డీని పొందవలసినదిగా బ్యాంకు చైర్మన్ గారు కోరియున్నారు. అలాగే ఇక్కడ సేకరించిన డిపాజిట్స్ మన జిల్లాలోని రైతాంగమునకు మరియు జిల్లా ప్రజలకు మాత్రమే వివిధ రకాల ఋణాలు మంజూరు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడుతుందని, అలాగే బ్యాంకు సిబ్బంది విరివిగా డిపాజిట్స్ సేకరించి బ్యాంకు అభివృద్ధికి పాటుపడవలెనని సూచించినారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ ఉమ్మడి కర్నూలు జిల్లా రైతులకు, ప్రజలకు, సహకార సంఘముల అధ్యక్షులకు, సిబ్బందికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియచేసినారు. ఈ కార్యక్రమమునకు బ్యాంకు ముఖ్యకార్యనిర్వహణాధికారి పి. రామాంజనేయులు, కర్నూలు, నంద్యాల జిల్లాల సహకార శాఖాధికారులు జి. వెంకట క్రిష్ణ మరియు ఎన్. రామాంజనేయులు, జనరల్ మేనేజరు కె. శివలీల డి.జి.యం.లు కె. ఉమామహేశ్వర రెడ్డి, శ్రీ బి. సునీల్ కుమార్ , బి.వి. నాగిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు పండుగ సందర్భంగా నూతన కార్మిక దుస్తులు పంపిణీ



వరదయ్యపాలెం జనవరి 13(శ్రీ చక్ర) వరదయ్య పాలెం మండలం లోని బత్తల వల్లం పంచాయతీ సర్పంచ్ లోకేశ్వరి, పంచాయతీ కార్యదర్శి యూసుఫ్ ఖాన్ ఆధ్వర్యంలో పంచాయతీ లోని చెత్త సేకరించి వీధులను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని కోరుకునే వారిని సంక్రాంతి పండుగ సందర్భంగా వారికి నూతన కార్మిక దుస్తులను అందజేయడం జరిగింది. అంతే కాకుండా మూడు సంవత్సరాలుగా కార్మికులకు దుస్తులు ఇవ్వకుండా నిలిచిపోయిన సందర్భంగా నేడు దుస్తులతో పాటు 2లీటర్ల వంట నూనె,పాదరక్షలు,నిత్యావసర సరుకులు పంపిణీ చేసాము అని సర్పంచ్ లోకేశ్వరి, పంచాయతీ కార్యదర్శి యూసుఫ్ ఖాన్ తెలియజేసారు.

## ప్రజలందరికీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సంక్రాంతి శుభాకాంక్షలు



వరదయ్యపాలెం జనవరి 13(శ్రీ చక్ర) సత్యవేడు నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కను మ..., కొండచుట్టు.. పండుగలను అందరూ ప్రశాంత వాతావరణం లో ఆనందంగా జరుపుకోవాలని ఆకాం క్షించారు. సత్యవేడు నియోజకవర్గం లోని దాదాపు 2.20 లక్షల మంది రైతులు, నిరుపేదలు, వ్యవసాయ కూలీ కుటుంబాల్లో ఈ పండుగ కొత్త వెలుగులు తెస్తుందని ఆదిమూలం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వం, మంత్రి వర్యులు నారా లోకేష్ అడుగు జాడల్లో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది కూడా వర్షాలు సంవృద్ధిగా కురిసి అన్నదాతలు, అన్నీ వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అభిలషించారు

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కు చెందిన బిఈపిసి ఫౌండేషన్ వారు సంక్రాంతి సందర్భంగా హై స్కూల్ గిరిజన కాలనీలోని 25 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ వరదయ్యపాలెం జనవరి 13(శ్రీ చక్ర) కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఈవో పి ఆర్ డి బసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్ధుల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు రియాజ్ ను ఆయన అభినందించారు . ఈ సంస్థ విద్యార్థుల కోసం చేస్తున్న సేవలను ఆయన అభినందించారు అదేవిధంగా పేదవారిని దృష్టిలో ఉంచుకొని ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంత గొప్ప విషయమని స్థానిక యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై సహకారం అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రియాజ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకారం అందించిన దాతలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటేశ్వర్లు , తెలుగుదేశం నాయకులు ఉమర్ ఫరూక్, ఆశా వర్కర్ గోవిందమ్మ బిఈపిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు... తహసిల్దార్ ఉదయ్ భాస్కర్

జీలుగుమిల్లి జనవరి 13 (శ్రీ చక్ర)మండల వ్యాప్తంగా కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ జి.ఉదయ్ భాస్కర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎక్కడైనా కోడి పందాలు, జూదం, గుండాట,కోతాట వంటి జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలం లో ఎక్కడ కూడ కోడి పందాలు, గుండాట, బెట్టింగులు లాంటివి జరగకుండా పోలీసు, రెవిన్యూ సిబ్బంది నిఘా పెట్టాలన్నారు. అటువంటి వాటిని ప్రోత్సహించే వారి పై బైండోవర్ కేసులు నమోదు చేయనున్నట్లు తహసిల్దార్ ఉదయ్ తెలిపారు..



# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టి.జి.భరత్





కర్నూలు, జనవరి 13 (శ్రీచక్ర): ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టి.జి.భరత్ జిజిహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు..మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ సర్వజన వైద్యశాల డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి నిర్వహించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెక్స్ట్ జెన్ ఈ హాస్పిటల్ సాఫ్ట్వేర్ ను వినియోగించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని వైద్య సేవలు పేపర్ లెస్ గా అందించే విధంగ చర్యలు తీసుకోవాలని.మంత్రి వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పందులను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని, మ్యాన్ హోల్స్ ఓపెన్ చేసి అందులో ఉన్న చెత్త ను తీసి పందులను మేపుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీస్ అధికారులను ఆదేశించారు..ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆక్సిజన్ సరఫరా అంశం పై అధికంగా చెల్లిస్తున్నారని, తన సొంత ఆసుపత్రికి కేవలం 13 రూపాయలు చొప్పున ఆక్సిజన్ సరఫరా జరుగుతున్నదని, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మాత్రం 38 రూపాయలు చెల్లిస్తున్నారని, ఈ విషయాన్ని తాను పలు మార్లు ప్రస్తావించానని మంత్రి పేర్కొన్నారు... కావున వెంటనే ఈ ధరలను తగ్గించి ప్రభుత్వ ధనాన్ని పొదుపు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు. కలెక్టర్ స్పందించి, ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఒక ఎలక్ట్రికల్ ఇంజనీర్ ను కేటాయించవలసిందిగా మంత్రి కలెక్టర్ కు సూచించారు.. అంబులెన్స్ లు పేషెంట్ ల కుటుంబాల నుండి ఎక్కువ డబ్బులు వసూలు చేయకుండా ధరలను నిర్ణయించి, ఆ వివరాలను ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 5, 6 ప్రదేశాల్లో వాటిని ప్రదర్శించాలని మంత్రి జిజిహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు..జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ పేషెంట్ ఓపి తీసుకున్నప్పటి నుండి ఏ రోగం ఉంది, ఏ పరీక్షలు చేశారు లాంటి వివరాలు అన్నీ కూడా కేవలం మాన్యువల్ గా కాకుండా ఆన్లైన్ లో (అభా యాప్) లో కూడా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిజిహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు... నెఫ్రాలజీ ఆపరేషన్ థియేటర్ జనవరి చివరి తేదీ నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపిఎంఎస్ఐడిసి అధికారులను ఆదేశించారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పారిశుధ్యం బాగా మెయింటైన్ చేయాలని, సంబంధిత ఏజెన్సీకి మెయింటెనెన్స్ ప్రకారంగా మార్కులు వేయాలని కలెక్టర్ జిజిహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు..హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్క్రాప్ చాలా ఉందని క్లియర్ చేయించాలని, డ్రెయిన్లను శుభ్రం చేయించాలని, ఆక్సిజన్ లీకేజ్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, హాస్టల్ పరిసరాల్లో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయించాలని మంత్రి దృష్టికి తీసుకొని రాగా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సమావేశంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ చిట్టి నరసమ్మ , ఆసుపత్రి సూపరిండెంట్ డా.వెంకటేశ్వర్లు, ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్ , రఘునాథ్ రెడ్డి , జగదీష్ , ప్రదీప్ , పద్మజ, ఏపీఎంఐడిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేటి కవుల రచనా శైలిపై అద్దేపల్లి ప్రభావామే అదికం అద్దేపల్లి వర్ధంతి సభలో వక్తలు.





రామచంద్రపురం, జనవరి 13 ( శ్రీచక్ర)నేటి కవులరచనా శైలిపై అద్దేపల్లి ప్రభావం అధికంగా ఉంటుందని గోదావరికవి డాక్టర్ ర్యాలి శ్రీనివాసు అన్నారు . అభ్యుదయ కవి అద్దేపల్లి రామ్మోహన రావు 10వ వర్ధంతి సభ సాహితీ గోదావరి సంస్థ ఆధ్వర్యంలో రామచంద్రపురం సాయిబాబా ఆలయంలోని సభా మందిరంలో నిర్వహించారు. సభకు గోదావరి కవి అధ్యక్షత వహించి ప్రసంగించారు. కవులంతా అద్దేపల్లి వారసులేని ఆయన ఈ సందర్భంగా అన్నారు. సభకు ముఖ్య అతిథిగా అమెరికాలో సాఫ్ట్వేర్ కంపెనీ నడుపుతున్న నల్లం చంద్రశేఖర్ పాల్గొని భాషా సాహిత్యాలకు సాహితీ గోదావరి సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రముఖ వక్త కవి ఆర్ వి వి రాజా మాట్లాడుతూ అద్దేపల్లి రచన వైభవం అసామాన్య మైనదని అన్నారు. అనంతరం కవులు అభ్యుదయ కవితలు చదివి వినిపించారు. కవులను జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గం సభ్యులు, ఉపాధ్యాయులు గరగ ఈశ్వరరావు శాలువ ప్రశంసా పత్రము, బహుమతులు ఇచ్చి సత్కరించారు. ఈ వర్ధంతి సభలోకవులు గరగ రామకృష్ణ డా. శ్రీపాద సీతామహాలక్ష్మి పేరుమాంబ ,గరిమెళ్ళ శ్రీలక్ష్మి, చింతాడ రాంబాబు ,మల్లాడి శ్రీనివాస్, కల్లూరి రాజు, బంధకవి శ్రీనివాస రామారావ్ ఆర్ వి రాజా, డాక్టర్ ర్యాలి శ్రీనివాసు ,కవితలు చదివి వినిపించారు.

## ఆర్డీవో అఖిల చేతుల మీదుగా ఎపి ఎన్ జి జి ఓ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



రామచంద్రపురం, జనవరి 13( శ్రీచక్ర)రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ అధికారిణి దేవరకొండ అఖిల చేతుల మీదుగా ఎంపి ఎన్ జి జి ఓ అసోసియేషన్ డైరీ , క్యాలండర్ ను ఆవిష్కరించారు .ఈ మేరకు మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎంపి ఎన్ జి జి ఓ అసోసియేషన్ అధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు ఉద్యోగులకు రావలసిన బకాయిలు విడుదలకు సంఘం చేసిన కృషి గురించి ఈసందర్భంగా ఆర్డీవో అఖిల కు వివరాలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు చిక్కాల సూర్యారావు ,4 వ తరగతి ఉద్యోగుల సంఘము అధ్యక్షులు పి. ప్రసాద్ రామచంద్రపురం తాలూకా యూనిట్ కార్యదర్శి నయనాల శ్రీనివాసరావు ,ఉపాధ్యక్షులు ఇమ్మమ్ షరీఫ్ , డా.ప్రవీణ్ కార్యవర్గ సభ్యులు రోజమణి సి హెచ్ కామేశ్వరరావు , తదితర ఉద్యగులు పాల్గొన్నారు

# రామచంద్రపురంలో అట్టహాసంగా ప్రారంభమైన కోనసీమ సంక్రాంతి ఉత్సవ్

### మంత్రి సుభాష్,జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభం మూడు రోజులపాటు అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు









రామచంద్రపురం, జనవరి 13( శ్రీచక్ర)సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామచంద్రపురం వివిఎస్ ఎం కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి పురస్కరించుకుని మూటు రోజులపాటు నిర్వహిస్తున్న కోనసీమ సంక్రాంతి ఉత్సవ్ ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, పలువురు నేతల చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. ఈసందర్భంగా అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్,ఎమ్మెల్యేలు వేగుళ్ళ జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత సత్యం, కోనసీమ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గంధం పల్లంరాజు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, బెలూన్ లు గాలిలో ఎగరవేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంటేనే పచ్చని పైర్లు, కొబ్బరి తోటలు, నిండైన నదులు, సంపన్నమైన సంస్కృతి అని, పంటలు చేతికి అందిన వేళ కోనసీ మలో సంక్రాంతి పండుగను ప్రజలంతా ఐక్యంగా ఎంతో ఆనందకరం జరుపుకోవాలని అన్నారు. స్థానిక వి ఎస్ ఎం కళాశాల నందు మన సుభాష్- మన రామచంద్రపురం పేరిట ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలను రంగవల్లులు, ఎగ్జిబిషన్ స్టాల్స్ మంత్రి, ఎంపీ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ఆసక్తిగా పరిశీలించారు. ముగ్గుల పోటీలతో సాంస్కృతి సాంప్ర దాయాలు ఉట్టిపడే విధంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల కష్టానికి ఫలితం దక్కే ఈ పండుగ మన సంప్ర దాయాలు ఆచారాలకు ఎంతో ప్రతీక అన్నారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, ముగ్గుల అందాలు, గ్రామీణ క్రీడల ద్వారా కోనసీమ ప్రత్యేకతను చాటాయన్నారు. ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, శాంతి, సుభిక్షం తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ప్రజలందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ ప్రకృతి సోయగాలతో అలరారే కోనసీమలో సంక్రాంతి సంబరాలు మన సంస్కృతి సాంప్రదాయ వైభవం ఉట్టిపడేలా ప్రతి బింబిస్తున్నాయన్నారు. పంటల పండుగగా, ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఈ సంక్రాంతి పర్వదినాలు ప్రతి గ్రామం సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఆకాం క్షించారు.పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విధంగా, భద్రతా నియమాలు పాటిస్తూ, ప్రజలంతా ఆనందంగా ఈ పండుగను జరుపుకోవాలన్నారు . కోనసీమ ప్రజలందరికీ ఈ సంక్రాంతి కొత్త ఆశలు, కొత్త విజయా లు అందించాలని ఆకాంక్షించారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా లొల్ల లాకులు వద్ద సంక్రాంతి సంబరాలు సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పడవల డ్రాగన్ పోటీలు మూడు రోజులు చేపట్టా మని చివరి దశగా చేరాయన్నారు. ఈనెల 14, 15, 16 ఎస్ యానం గోవా కోకో సంక్రాంతి ఉత్సవాలు గోవా తరహాలో వివిధ రకాల పోటీలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈనెల 16వ తేదీ జగ్గన్న తోట ప్రభలు తీర్థాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటిం చిందని ఈ తీర్థంలో 11 గ్రామాల నుండి ప్రభలు రానున్నట్లు లక్షలాదిమంది ఈ తీర్థంలో పాల్గొంటారని అందుకు తగ్గ ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఒక ఎన్ డి ఆర్ ఎఫ్ టీం ను భద్రతా చర్యల కొరకు నియమించడం జరిగిందన్నారు అన్ని పండుగల కన్నా సంక్రాంతి అంటేనే కోనసీమ ప్రజలకు ఎంతో ముఖ్యమైన పండగగా ఆయన అన్నారు. ఎంపీ హరీష్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను నేటి యువతకు పరిచయం చేస్తూ మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు భారీ ఎత్తున సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ఆనందకరమన్నారు. ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వేగుళ్ల జోగేశ్వరరావు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, తెలుగుదేశం పార్టీ కోనసీమ జిల్లా కార్యదర్శి గంధం పల్లంరాజు, ఆర్డిఓ దేవరకొండ అఖిల, డీఎస్పీ రఘువీర్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రేవు శ్రీను తదితరులు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు మన భారతదేశమని అన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రదర్శన, రంగవల్లుల ముగ్గులు తెలుగుదనం ఉట్టిపడేలా రూపొందించిన ఫోటో ఎగ్జిబిషన్లో చిత్రీకరించిన ఫోటోలు, హరిదాసులు వేషధారణలు ఆహుతులను అందర్నీ విశేషంగా ఆకట్టు కున్నాయి

శ్రీచక్ర

బుధవారం జనవరి 14 2026

## ఆర్డీవో అఖిల చేతుల మీదుగా ఎపి ఎన్ జి జి ఓ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



రామచంద్రపురం, జనవరి 13( శ్రీచక్ర)రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ అధికారిణి దేవరకొండ అఖిల చేతుల మీదుగా ఎంపి ఎన్ జి జి ఒ అసోసియేషన్ డైరీ , క్యాలండర్ ను ఆవిష్కరించారు .ఈ మేరకు మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎంపి ఎన్ జి జి ఒ అసోసియేషన్ అధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు ఉద్యోగులకు రావలసిన బకాయిలు విడుదలకు సంఘం చేసిన కృషి గురించి ఈసందర్భంగా ఆర్డీవో అఖిల కు వివరాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిక్కాల సూర్యారావు ,4 వ తరగతి ఉద్యోగుల సంఘము అధ్యక్షులు పి. ప్రసాద్ రామచంద్రపురం తాలూకా యూనిట్ కార్యదర్శి నయనాల శ్రీనివాసరావు ,ఉపాధ్యక్షులు ఇమ్మమ్ షరీఫ్ , డా.ప్రవీణ్ కార్యవర్గ సభ్యులు రోజమణి సి హెచ్ కామేశ్వరరావు , తదితర ఉద్యగులు పాల్గొన్నారు.

## వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర ప్రజలకు బోగి,సంక్రాంతి, కనుమ,పండుగల శుభాకాంక్షలు వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్,



మార్కాపురం జనవరి 13 (శ్రీ చక్ర)మార్కాపురం.రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పర్వదిన శుభాకాంక్షలు అని వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో భోగి, సంక్రాంతి, కనుమ పండుగల ను ఆహ్లాదకరమైన వాతావరణంలో బంధుమిత్రులతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.. ప్రతి ఒక్కరి జీవితంలో ఈ భోగి, సంక్రాంతి, కనుమ, భోగభాగ్యాలు కలగాలని ఆబిలసించారు..వైసిపి నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి కి భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు..

## ఏ జీ పీ నాగేంద్ర రాజు ను సన్మానించిన టిడిపి నాయకులు



మార్కాపురం జనవరి 13(.శ్రీ చక్ర)మార్కాపురం..సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ అడిషనల్ గవర్నమెంట్ ప్లిడర్ (ఎ జి పి) గా నియమితులైన ప్రముఖ న్యాయవాది వనపర్తి నాగేంద్ర రాజును సోమవారం న పట్టణానికి చెందిన టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువ బొకేలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..వనపర్తి నాగేంద్ర రాజు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని అభిలశించారు. .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నందం శేఖర్,చల్లగాలి సాగర్,బహుజన నాయకులుజనుమాలనాగయ్య,లింగాల రామయ్య,జూ కుంట్ల భూపతి,అద్వకేట్వీరనారాయణ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు...

## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఇమ్మడి

మార్కాపురం జనవరి 13 (శ్రీ చక్ర)మార్కాపురం పట్టణం నందు శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపం నందు స్టార్ మస్తాన్ గకుమారుడి వివాహ మహోత్సవానికి హాజరైన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ గోపి, షేక్ షరీఫ్, ఉమ్మడి రవీంద్ర, కంబం వెంకట రమణ, శివ సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.×



# అట్టహాసంగా ఫ్రెండ్లీ రెవెన్యూ -ఫ్రెండ్లీ పోలీస్ క్రికెట్ మ్యాచ్

**చూపర్లను కట్టుకున్న సంక్రాంతి క్రీడా మ్యాచ్ శ్రీ కృత్తివెంటి క్రీడా ప్రాంగణంలో జనసేన- సంక్రాంతి సంబరాలు.విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా షీల్డ్ పంపిణీ**

**భారీగా తరలివచ్చిన కూటమి పార్టీ శ్రేణులు**







రామచంద్రపురం, జనవరి 13 (శ్రీచక్ర)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో గల శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి పురస్కరించుకుని ముందస్తుగా జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్రెండ్లీ రెవెన్యూ -పెండ్లి పోలీస్ క్రికెట్ మ్యాచ్ ఆహుతులను ఆకట్టుకుంది . ఈ మేరకు స్థానిక జనసేన సీనియర్ నాయకులు కొండ్రెడ్డి శ్రీనివాస్ సౌజన్యంతో సత్యవాడ శ్రీహరి పంతులు నిర్వహణా బాధ్యతలు స్వీకరించి జనసేన నాయకులతో కలిసి కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఫ్రెండ్లీ పోలీస్ ఫ్రెండ్లీ రెవెన్యూ అనే నినాదంతో పోలీస్ శాఖ,రెవెన్యూ శాఖ అధికారుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ డివిజనల్ అధికారి దేవరకొండ అఖిల, డిఎస్పీ రఘువీర్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసి చైర్మన్ యశ్వంత్ రాయ్, హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉత్సాహంగా సాగిన క్రికెట్ పోటీలు ఫ్రెండ్లీ పోలీస్, ఫ్రెండ్లీ రెవెన్యూ అనే రెండు బ్యాచ్‌లుగా విభజించి పోటీలు నిర్వహించగా, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ప్రేక్షకులను అలరించారు.ఈ పోటీల్లో పోలీస్ డిపార్ట్మెంట్ విజేతలుగా నిలిచింది. దీంతో ఆదివారం అధికారులు విధి ఒత్తిడుల నుంచి కొంత విరామం తీసుకుని,క్రీడా మైదానంలో స్నేహభావంతో ఆటలాడడం అందరి మనసులను హత్తుకుంది. మ్యాచ్ ముగింపు అనంతరం ఆర్డీవో అఖిల ఇరువురు జట్లకు , డీఎస్పీ రఘువీర్ తో కలిసి మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ వేళఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నా ఈ సంవత్సరం ఎన్నడూ లేని విధంగా నూతన ఆలోచనలుతో ప్రజల భాగస్వామ్యంతో జరగడం చాలా ఆనందంగా ఉందన్నారు. పోలీస్?రెవెన్యూ శాఖల మధ్య మాత్రమే కాకుండా, ప్రజలతోనూ మరింత స్నేహబంధం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీస్ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ సిబ్బంది, క్రీడాభిమానులు, స్థానిక పెద్దలు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ఆధ్వర్యం వహించిన పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూసంక్రాంతి పండుగ స్ఫూర్తికి తగ్గట్లుగా, ఐక్యత, స్నేహం, ప్రతీకగా నిలిచిన ఈ ఫ్రెండ్లీ పోలీస్ ? ఫ్రెండ్లీ రెవెన్యూ క్రికెట్ పోటీలు రామచంద్రపురం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమంగా నిలిచాయి అన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా,సామాజిక కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి, ప్రజలకు మరింత దగ్గరయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాజులూరు మండల జనసేన అధ్యక్షులుబొండా వెంకన్న , కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ, మట్టా దుర్గారావు, దొడ్డ దుర్గాప్రసాద్, పడాల లోవరాజు, పోలిశెట్టి పెదబాబు, కొండ్రెడ్డి నాయుడు, చిక్కం శ్రీను , సంపత్, ఆదిత్య, రామ్ లక్ష్మణ్, కైఫ్, శెలగల వెంకటేష్, కనకాల వెంకటేశ్వరరావు, కంచు మర్తి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు దాచిపెట్టి...!రాజకీయ ఆరోపణలు తగవు...,


**తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి కుంచం. దయాకర్ వెల్లడి ....,**



కోట: జనవరి 13 (శ్రీ చక్ర): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్న నిర్ణయాలను వక్రీకరించి,అనత్య ఆరోపణలు చేయడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కుంచం దయాకర్ మండిపడ్డారు.మంగళవారం నాడు ఆయన వాకాడు లో విలేకరులతో మాట్లాడుతూవైసీపీ సీనియర్ నేత కొడవలూరు భక్తవత్సల రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ ఆవేశంతో చేసినవే తప్ప వాస్తవాలకు దూరమని ఆయన స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ప్రజల పరిపాలనా సౌల భ్యం, వికేంద్రీకరణ,అభివృద్ధి లక్ష్యం గానే తీసుకుంటున్నదని తెలిపారు. గూడూరు విభజన ప్రజల కోసమే... గూడూరు విభజన వల్ల ప్రజలకు నష్టం జరుగుతుందన్న వైసీపీ ఆరోపణలు నిరాధారమ న్నారు. గత వైసీపీ పాలనలో జిల్లాల ఏర్పాటు పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం చేశారని,దాని వల్ల పరిపాలన గందరగోళంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం పునర్వ్యవస్థీకరణ ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యా లయాలు చేరువ య్యేలా చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. కోట,వాకా డు,చిట్టవ యూరు మండ లాల ప్రజలకు సేవలు వేగంగా అం దాలన్న ఉద్దేశంతోనే ఈ మార్పులు చేశామని,గూడూరు విశిష్టత ను తగ్గించాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఎక్కడా లేదన్నారు.ఎన్ఆర్ఈజీఎస్ పేరు మార్పుపై అపోహలు...,


ఎన్ఆర్ఈజీఎన్ పేరు మార్పును రాజకీయ రంగు అద్దడం సరికాదన్నారు.పథకం పేరు మారినంత మాత్రాన పేదలకు ఉపాధి దూరమయ్యిందా? అని ప్రశ్నించారు.ఉపాధి హామీ పథకం కొనసాగుతూనే ఉందని, పనిదినాలు,వేతనాలు ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు.రాష్ట్ర వాటా పెంపుపై భయాలు చూపడం ద్వారా వైసీపీ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని,ఆర్థిక క్రమశిక్షణతోనే పథకాలు అమలు అవుతున్నాయని చెప్పారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై వైసీపీ ద్వంద్వ వైఖరి...,రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో వైసీపీ నేతలు ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారని దయాకర్ ఆరోపించారు.వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఈ ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రాలేదని గుర్తు చేశారు. న్యాయపరమైన చిక్కులు, అంతర్రాష్ట్ర సమస్యలను పట్టించుకోకుండా అప్పట్లో రాజకీయ ప్రకటనలు చేశారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం మాత్రం చట్టబద్ధంగా,రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినకుండా ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తోందన్నారు.వ్యర్థమని ఎక్కడా ప్రభుత్వం చెప్పలేదని,ప్రాజెక్టు వినియోగంపై సమగ్ర అధ్యయనం జరుగుతోందని స్పష్టం చేశారు.రాజముద్ర పాస్ పుస్తకాలు రైతుల రక్షణ కోసమే.., రీసర్వే పేరుతో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన పాస్ పుస్తకాల్లో భారీగా తప్పులు ఉన్నాయన్నది రైతులే అనుభవిస్తున్న వాస్తవమన్నారు.ఆ తప్పుల వల్ల రైతులు భూములు అమ్ముకోలేక,రుణాలు పొందలేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అందుకే కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించి తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తోందన్నారు.ఇది జగన్ బొమ్మ తొలగింపుకే పరిమితం కాదని,భూ హక్కుల భద్రత కోసమే రాజముద్ర పాస్ పుస్తకాలు తీసుకొచ్చామన్నారు.వందల కోట్ల దుర్వినియోగమన్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని కొట్టిపారేశారు.వైసీపీకి ప్రజా సమస్యలపై నైతిక హక్కు లేదుతమ పాలనలో ఐదేళ్లు ప్రజలను పట్టించుకోని వైసీపీ నేతలు, ఇప్పుడు ప్రజాభిమానం పొందుతున్న కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.ప్రజలు ఇప్పటికే ఎవరు అభివృద్ధికి అడ్డుగోడలుగా నిలిచారో,ఎవరు పరిపాలనను సరిదిద్దుతున్నారో స్పష్టంగా తీర్పు ఇచ్చారని ఈ సందర్భంగా కుంచం.దయాకర్ స్పష్టం చేశారు.

## ఆర్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజనులకు కూరగాయలు పంపిణీ



కోట : జనవరి 13 (శ్రీ చక్ర):కోట మండలం నార్త్ గిరిజన కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేద గిరిజన కుటుంబాలకు ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యం చైర్మన్ ఎంబేటి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో మంగళవారం కూరగాయల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ కటారి. జయ జయ రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ నేపథ్యంలో ఆర్.వి ఫౌండేషన్ ప్రతినిధులు తహసిల్దార్ కటారి. జయ జయ రావు కి పూలమాలలు శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం తహసిల్దార్ జయ జయ రావు చేతుల మీదుగా 120 కుటుంబాల వారికి కూరగాయలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జయ జయ రావు మాట్లాడుతూ ఆర్.వి. రమణయ్య పేదల కోసం అహర్నిశలు కృషి చేసేవారన్నారు. ఆయన పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం మంచిదన్నారు. అనంతరం ఆర్.వి.ఫౌండేషన్ చైర్మన్ ఎంబేటి వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ ఆర్వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజన కుటుంబాలకు పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నార్త్ గిరిజన కాలనీలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే. జయ జయ రావు,నార్త్ గిరిజన కాలనీ వాసులు,ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు


## మార్కాపురం పలక పర్యావరణానికి ఎంతో మేలుకిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ వెల్లడి



మార్కాపురం డిసెంబర్ 13 (శ్రీ చక్ర)మార్కాపురం.పిల్లల.విద్యాభ్యాసంలో పలకల వినియోగం చాలా ముఖ్యమైనది. పలకపై రాయడం వల్ల పిల్లలకు అక్షరాలు స్పష్టంగా నేర్చుకోవడం,లేఖనశైలివెంరుగువరచు కోవడంసులభమవు తుంది. ఇది పర్యావరణహితం కూడా, ఎందుకంటే కాగితం వినియోగం తగ్గుతుంది.కానీ, ఈ రోజుల్లో పలకల వినియోగం తగ్గిపోవడం వల్ల మార్కాపురం పలక తయారీ పరిశ్రమ.తీవ్రం.గాప్రభా వితమవుతోంది. ఈ పరిశ్రమపై ఆధారపడి సుమారు 60,000 మంది జీవనోపాధిపొందు తున్నారు. వినియోగం తగ్గడంతో ప్రతి సంవత్సరంఅనేకకుటుంబాలుఉపాధికో ల్పోతున్నాయి. ఇది ఆ ప్రాంత ప్రజలకుతీవ్రమైన.సమస్యగా మారింది.అందువల్ల, మీ ప్రసంగాలలో పలకల ప్రాముఖ్యతగురించిప్ర స్తావిం చమని మనవి. మీరు ఈ విషయాన్ని ప్రస్తావిస్తే, సమాజంలో అవగాహన పెరిగి, పరిశ్రమకు మళ్లీ ప్రోత్సాహం లభిస్తుంది. వేలాది కుటుంబాలు ఉపాధి పొందగలవు.మీ సహకారం కోసం మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని భారతీయ జనతా కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కోశాధికారి.ప్రకాశం జిల్లా భారతీయ జనతా కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు ఒక ప్రకటనలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు

## భైరవ కోన క్షేత్రాన్ని సందర్శించిన బీజేపీ నేత బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి

మార్కాపురం జనవరి 13 (శ్రీ చక్ర)మార్కాపురం సి ఎస్ పురం.బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలసి ఆ పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మంగళవారం భైరవ కోన పుణ్య క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరిస్వామికి ప్రత్యేకపూజలునిర్వహించారు. తొలుత ఆలయానికి చేరుకున్న డాక్టర్ ఏలూరికి ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ బ్రహ్మ సూత్రాలతో ప్రతిష్టించబడిన శివ లింగాలను ప్రత్యక్షంగా చూడడం చాల ఆనందంగా ఉందన్నారు. దక్షిణ భారత దేశంలోనే ఏకశిల ఆలయం భైరవ కోన పుణ్య క్షేత్రం కావడం మన ప్రాంత అదృష్టం అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీనాయకత్వంలో దేశభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక భావజాలాన్ని పెంపొందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలోడాక్టర్ఏలూరిరామచంద్రారెడ్డి తో పాటుపార్టీజిల్లాఉపాధ్యక్షులు నరాల శ్రీనివాస రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొండిశెట్టి రవనయ్య, ఉమ్మడిశెట్టి శ్రీనివాస్, సత్యం తదితరులు వున్నారు.



# రెండు వారాలు చక్కెర తీసుకోవడం మానేస్తే మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!



చక్కెర మన జీవితంలో ఒక భాగమైంది. దీనిని తీసుకోవడం అనేది మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది. ముఖ్యంగా స్వీట్స్ అంటే ఇష్టం ఉండని వారు ఉండరు. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. సంతోషంగా ఉల్లాసంగా ఉండటానికి సహాయపడుతుంది. కానీ చక్కెరను ఎక్కువగా తీసుకుంటే అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా బరువు పెరుగుతారు. దంతాలు పుచ్చిపోవడం, మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. గుండె జబ్బులతో పాటు క్యాన్సర్ కూడా వచ్చే ప్రమాదం పొంచి ఉంది. కనుక దీనిని వీలైనంతవరకు తక్కువ మోతాదులో తీసుకోవడం ఉత్తమం. చక్కెరను పూర్తిగా రెండు వారాల పాటు తీసుకోవడం మానేస్తే మీ శరీరంలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. చక్కెర తీసుకోవడం నిలిపివేస్తే: చక్కెరను నిలిపివేసినప్పుడు, మీ శరీరం ప్రతిస్పందించడం ప్రారంభిస్తుంది. మీరు అలసట, తలనొప్పి లేదా చిరాకు వంటి లక్షణాలను అనుభవించవచ్చు. చక్కెర కోసం మీ శరీరం ఆరాటపడుతుంది. ఈ లక్షణాలు సాధారణంగా కొన్ని రోజుల్లో తగ్గిపోతాయి. మొదటివారంలో చక్కెరను తొలగించడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. మీరు బరువు తగ్గేందుకు తోడ్పడుతుంది. చక్కెరలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. చక్కెరను తగ్గించడం వల్ల మీరు కేలరీలను తగ్గించుకోవచ్చు. మీ చర్మం మెరుగుపడుతుంది. చక్కెర వాపును కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ చర్మం స్పష్టంగా కనిపిస్తుంది. గుర్తు పట్టలేనంతగా మారిపోయిన రవితేజ..ఇలా ఉన్నాడేంటీ..? రెండు వారాల తరువాత: చక్కెర కోసం కోరికలు తగ్గుతాయి. ఇది చక్కెరను నివారించడం సులభం అవుతుంది. మానసిక స్థితిలో మెరుగుదల కన్పిస్తుంది. చక్కెర మానసిక కల్లోలం కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. చక్కెర పేగులో చెడు బ్యాక్టీరియాను పెంచుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చక్కెర నిద్రకు అంతరాయం కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "బరువు తగ్గాలంటే ఉదయం ఈ పనులు తప్పక చెయ్యండి!" చక్కెరను తగ్గించడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చక్కెర అధిక రక్తపోటు , కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. చక్కెర ఇన్సులిన్ నిరోధకతను పెంచుతుంది. కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. చక్కెర క్యాన్సర్ కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలకు బదులుగా సహజమైన ఆహారాలను ఎంచుకోవడం మంచిది.. చక్కెర పానీయాలకు బదులుగా నీరు లేదా టీ త్రాగండి. స్వీట్లు , డెజర్ట్‌లను పరిమితం చేయండి. చక్కెరను తగ్గించడం వల్ల మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఈ మార్పులను మీ జీవితంలో చేర్చడం ద్వారా మీరు మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు మరియు ఎక్కువ కాలం జీవించవచ్చు.

# బరువు తగ్గాలంటే ఉదయం ఈ పనులు తప్పక చెయ్యండి!

ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరం కోరుకుంటాం. ఇక ప్రస్తుతం సమాజంలో ఆరోగ్యం నిజంగానే మహాభాగ్యంగా మారిపోయింది. ప్రతి ఇంట్లోనూ అనారోగ్యంతో బాధపడుతున్నవాళ్ళు ఎక్కువైపోయారు. ముఖ్యంగా ఊబకాయం సమస్య మనుషులను రోగాలపాలు చేస్తుంది. విపరీతంగా బరువు పెరిగి, ఫలితంగా అనేక రోగాలు వస్తున్న పరిస్థితి ఉంది. అయితే అటువంటివారు బరువు తగ్గాలంటే ఉదయాన్నే ఏం చేయాలి? ఏ పనులతో మనం బరువు తగ్గడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది? ప్రస్తుతం మనం తెలుసుకుందాం. బరువు తగ్గాలంటే ఇవి చెయ్యండి ఇక బరువు తగ్గాలనుకుంటున్న వారు ఉదయం చేసే దినచర్య బరువు తగ్గడానికి ఒక గొప్ప మార్గంగా చెప్పవచ్చు. ఎవరైతే బరువు తగ్గాలని గట్టి ప్రయత్నం చేస్తారో అటువంటి వారు ముఖ్యంగా తెల్లవారుజామున 5 పనులు చేయాలి. ఈ ఐదు పనులను క్రమ పద్ధతిలో ప్రతిరోజు చేస్తే ఖచ్చితంగా బరువు తగ్గడానికి ఇది దోహదం చేస్తుంది. ప్రతి ఒక్కరూ సమయానికి నిద్రలేవాలి. బరువు తగ్గాలనుకునేవారు నిర్దిష్ట నిద్ర సమయాన్ని కేటాయించుకోవాలి. మార్చిలో శుక్రుడి అరుదైన కదలికలు.. ఈ రాశులు మట్టి పట్టుకున్నా వజ్రం అవుతుంది ఉదయం నిద్ర లేచాక ఇవి చెయ్యండి సూర్యోదయం కాకముందే నిద్రలేచి ఆరోగ్యం పైన దృష్టి పెట్టాలి. ప్రతిరోజు ఒకే సమయంలో నిద్ర లేవడం బరువు నిర్వహణకు ఎంతగానో దోహదం చేస్తుంది. ఇక బరువు తగ్గాలి అనుకునేవారు ఉదయం నిద్ర లేచిన తర్వాత గోరువెచ్చని నీటిని తాగాలి. ఉదయాన్నే గోరువెచ్చని నీళ్లను తాగడం వల్ల జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. జీవక్రియలు వేగవంతంగా మారి అవి శరీరాన్ని హైడ్రేట్ చేస్తాయి. ఉదయం ఈ పనులతో బరువుకు చెక్ బరువు తగ్గాలి అని భావించేవారు ఉదయం అల్పాహారాన్ని అస్సలు మర్చిపోకూడదు. ఆరోగ్యవంతమైన అల్పాహారాన్ని తీసుకోవాలి ఇక అల్పాహారాన్ని కూడా మితంగా తీసుకోవాలి. ఎక్కువ ఫైబర్ ఉన్న ఆహారాన్ని అల్పాహారంగా చేసుకుంటే మంచిది. బరువు తగ్గాలని భావించేవారు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఉదయం దినచర్యలో వ్యాయామాన్ని ఒక భాగం చేసుకోవాలి. జాగింగ్, యోగ, బ్రిస్క్ వాకింగ్ వంటివి చెయ్యాలి. ఉదయాన్నే వ్యాయామం చేయడం బరువు తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఇవి చెయ్యండి.. ఈజీగా బరువు తగ్గుతారు అంతేకాదు ప్రశాంతతను అలవాటు చేసుకోవడానికి మెడిటేషన్ చేయాలి. బరువు తగ్గడంలో మెడిటేషన్ కూడా ఎంతో బాగా ఉపయోగపడుతుంది. చాలామంది ఒత్తిడితో బరువు పెరుగుతారు. అందుకే ఒత్తిడిని తగ్గించి బరువును నియంత్రించడానికి మానసికంగా ఆరోగ్యంగా ఉండడం కూడా చాలా అవసరం. ధ్యానం ఒత్తిడి స్థాయిలను తగ్గించి హార్మోన్లను సమతుల్యం చేయడానికి దోహదం చేస్తుంది. ప్రతిరోజు ఉదయం ఎవరైతే ఈ పనులు నిర్దిష్ట సమయంలో చేస్తారో వారు కచ్చితంగా బరువు తగ్గుతారు.




# నల్ల రంగు టమోటా తింటున్నారా..? అయితే జరిగేది ఇదే..!

టమోటాలు సాధారణంగా ఎరుపు రంగులోనే అందరూ చూసి ఉంటారు. కానీ నల్ల టమోటాలు కూడా ఉంటాయనేది అతి తక్కువ మందికి తెలుసు. అయితే ఎరుపు రంగు టమోటాలు కన్నా నల్ల రంగు టామోటాల్లోనే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. మరి నల్ల రంగు టమోటాల్లో ఉండే ఆరోగ్య ప్రయోజనాలను ఏంటో తెలుసుకుందాం.నల్ల టమోటాలు కూడా తియ్యగా, పుల్లగా మరియు జ్యుసిగా ఉంటాయి, నల్ల టమోటాలు సాధారణంగా ముదురు ఎరుపు లేదా ఊదా రంగులో ఉంటాయి, దాదాపు నల్లగా కనిపిస్తాయి. నల్ల టమోటాలు సాధారణంగా తీపి మరియు పుల్లని రుచిని కలిగి ఉంటాయి. వాటిలో కొద్దిగా పొగ రుచి కూడా ఉంటుంది.నల్ల టమోటాలు విటమిన్లు మరియు ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి, మరియు వాటిలో లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ కూడా అధికంగా ఉంటుంది. నల్ల టమోటాలను సలాడ్లు, సాస్‌లు మరియు ఇతర వంటకాలలో ఉపయోగించవచ్చు. వాటిని కాల్చి లేదా



వేయించి కూడా తినవచ్చు.నల్ల టమోటాలు ఆరోగ్యానికి చాలా మంచివి. వాటిలో విటమిన్ సి, పొటాషియం మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ కూడా అధికంగా ఉంటుంది, ఇది క్యాన్సర్ మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. గుర్తు పట్టలేనంతగా మారిపోయిన రవితేజ..ఇలా ఉన్నాడేంటీ..? నల్ల టమోటాల యొక్క కొన్ని ప్రయోజనాలు: నల్ల టమోటాలలో విటమిన్ సి, విటమిన్ ఎ, పొటాషియం మరియు ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.నల్ల టమోటాలలో ఆంథోసియానిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి శరీరానికి హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి.నల్ల టమోటాలలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి, కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక. నల్ల టమోటాలు సాధారణ టమోటాల కంటే కొంచెం తీపిగా మరియు రుచిగా ఉంటాయి. నల్ల టమోటాలను ఎలా ఉపయోగించాలి: నల్ల టమోటాలను సలాడ్లలో ఉపయోగించడం వల్ల వాటి రుచి మరియు పోషక విలువ పెరుగుతుంది.నల్ల టమోటాలను కూరలు, సాస్‌లు మరియు సూప్‌లలో ఉపయోగించవచ్చు.నల్ల టమోటాలను చిన్న ముక్కలుగా చేసి స్నాక్స్‌గా తినవచ్చు. నల్ల టమోటాలు ఆరోగ్యానికి చాలా మంచివి మరియు వాటిని వివిధ రకాలుగా ఉపయోగించవచ్చు. మీరు వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈ లక్షణాలు ఉంటే ఫ్యాటీ లివర్ ఉన్నట్టే ... జాగ్రత్త!



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. అటువంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కచ్చితంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అనారోగ్యకరమైన జీవనశైలి, ఊబకాయం మనలో ఫ్యాటీ లివర్ సమస్యను పెంచుతుంది. కాలేయంపై కొవ్వు అధికంగా పేరుకుపోవడాన్ని ఫ్యాటీ లివర్ అంటారు. ప్రస్తుతం సమాజంలో చాలామంది ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అసలు ఈ ఫ్యాటీ లివర్ సమస్య ఎలా వస్తుంది దీని లక్షణాలు ఏమిటి అనేది తెలుసుకుందాం. ఈ కారణాలతో ఫ్యాటీలివర్ సమస్య సరైన జీవన శైలి లేకపోవడం, మంచి ఆహారపు అలవాట్లు లేకపోవడం, శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడంతో, అధిక బరువు, అధిక ఆల్కహాల్ తీసుకోవడం, డయాబెటిస్ మెల్లిటస్, ఇన్సులిన్ నిరోధకత, రక్తంలో అధిక స్థాయి కొవ్వులు, మెటబాలిక్ సిండ్రోమ్ కారణంగా ఫ్యాటీలివర్ సమస్య వస్తుంది. ఇక ఫ్యాటీ లివర్ సమస్య వచ్చిన వారికి కొన్ని లక్షణాలు కచ్చితంగా కనిపిస్తాయి. థియేటర్‌లో ఎక్కువ రోజులు ఆడి ప్రపంచ రికార్డు నెలకొల్పిన తెలుగు సినిమా ఈ లక్షణాలతో ఫ్యాటీ లివర్ సమస్య ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారి కళ్ళు పసుపు రంగులోకి మారుతాయి. రక్తంలో బిలురూబిన్ పెరిగి చర్మం మరియు కళ్ళు పసుపు రంగులో కనిపించడం ప్రారంభమవుతుంది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి చర్మ సంబంధిత సమస్యలు వస్తాయి. చర్మంపై దురద సమస్య కనిపిస్తుంది. విపరీతంగా బరువు పెరుగుతారు. ఫ్యాటీ లివర్ వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. అధిక బరువుతో పాటు

ఈ లక్షణాలు దీనివల్ల బరువు పెరిగే సమస్య ఎక్కువవుతుంది. దీని కారణంగా పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయి అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి నిద్రలేమి ఒక సహజ లక్షణంగా ఉంటుంది. ప్రతిరోజు రాత్రి సరిగా నిద్ర పోలేక వారు ఇబ్బంది పడతారు. రోజంతా అలసటగాను, బద్ధకంగానూ ఉంటారు. నోటీసులు 5 ప్రారంభ దశలో జీవనశైలిలో కొన్ని మార్పులతో ఫ్యాటీ లివర్ కు చెక్ ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి పీరియడ్స్ క్రమ రహితంగా ఉంటాయి. నెలసరి సరిగ్గా రాక మహిళలు ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఎవరికైతే ఈ లక్షణాలు ఉంటాయో వారు ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడు తున్నట్లుగా గుర్తించాలి. నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స తీసుకోవాలి. ఫ్యాటీ లివర్ ప్రారంభ దశలో ఉన్నట్లయితే, వారి లిలో కొన్ని మార్పులు చేయడం ద్వారా ఫ్యాటీ లివర్ వ్యాధిని నివారించవచ్చు లేదా తగ్గించవచ్చు.

# లొట్టలేసుకుని ఆల్చిప్పలు తింటున్నారా? అసలు విషయం తెలిస్తే మాత్రం ఆగలేరు!

సీ ఫుడ్స్ అనగానే మనకు వెంటనే గుర్తుకు వచ్చేవి చేపలు, రొయ్యలు, పీతలు, ఎండ్రకాయలు. కానీ విదేశాల్లో మాత్రం ఎక్కువగా ఆల్చిప్పలను తినడం ఫ్యాషన్. వీటిని సూప్ రూపంలో కూడా తీసుకుంటారు. జపాన్, అమెరికా దేశాల్లో ఎక్కువగా తింటుంటారు. అయితే మనదేశంలోని కొన్ని ప్రాంతాల్లో కూడా ఆల్చిప్పలను తెగ తింటున్నారు. వీటిని తీసుకోవడం వల్ల రుచితో పాటు ఆరోగ్యానికి చాలా మంచిది. ఆల్చిప్పల యొక్క ప్రయోజనాలు ఆల్చిప్పలు అనేక రకాల పోషక పదార్థాలకు మంచి మూలం. ఇందులో ప్రోటీన్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బి12, జింక్ మరియు ఐరన్ వంటివి ఉన్నాయి. దీనిలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది, ఇది కండరాల నిర్మాణం , మరమ్మత్తుకు అవసరం. ఈ ఆల్చిప్పలలో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యానికి, మెదడు పనితీరుకు మంచివి. దీనిలో ఉండే విటమిన్ బి12 నాడీ వ్యవస్థకు , ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం. వీటిని తీసుకోవడ వల్ల రోగనిరోధక వ్యవస్థను పెంపొందిస్తుంది. గాయాలు మానడానికి తోడ్పడుతుంది. దీనిలోని ఐరన్ ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం. ంశ్రీబనీ ఖీవజీట విడాకుల బాట పట్టిన స్టార్ హీరో, హీరోయిన్..? నెల రోజులకే ఆల్చిప్పలు యొక్క నష్టాలు కొన్ని రకాల ఆల్చిప్పలలో పక్షవాతపు షెల్ఫిష్ పాయిజనింగ్‌మరియు డయాస్ఫోరిక్ షెల్ఫిష్ పాయిజనింగ్ వంటి టాక్సిన్స్ ఉండవచ్చు. ఈ టాక్సిన్స్ వికారం, వాంతులు, విరేచనాలు మరియు నరాల సమస్యలకు కారణమవుతాయి. కొన్ని రకాల టాక్సిన్స్ , బ్యాక్టీరియా ఉండవచ్చు, ఇవి ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయి. అలర్జీలు కూడా చాలా సాధారణం. ఈ టాక్సిన్స్ వికారం, వాంతులు, విరేచనాలు , నరాల సమస్యలకు కారణమవుతాయి. ఆల్చిప్పలలో సాల్మొనెల్లా ఇ. కోలై వంటి బ్యాక్టీరియా ఉండవచ్చు. ఈ బ్యాక్టీరియా ఆహార విషానికి కారణమవుతాయి. ఆల్చిప్పలు అంటే అలర్జీ ఉన్నవారికి దురద, దద్దుర్లు, వాపు మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతాయి."మహిళలకు వైట్ డిశ్చార్జ్ ఎందుకు అవుతుంది? ఇది ప్రమాదమా ?" ఆల్చిప్పలను ఎలా తీసుకోవాలి ఆల్చిప్పలను తీసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం . తాజాగా ఉన్న ఆల్చిప్పలను మాత్రమే కొనండి. వీటిని బాగా ఉడికించడం వల్ల టాక్సిన్స్ , బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడుతుంది. అలర్జీ ఉన్నవారు ఆల్చిప్పలను తీసుకోకూడదు. ఆల్చిప్పలు రుచికరమైనది , పోషకమైనది, కానీ దానిని తీసుకోవడం వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కనుక వీటిని తీసుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. మీకు ఆల్చిప్పల గురించి ఏవైనా ప్రశ్నలు ఉంటే, మీ వైద్యుడిని సంప్రదించండి..

# స్పోర్ట్స్ న్యూస్

## విరాట్ మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడినా...

### ఫ్యాన్స్ బాధపడుతున్నారు: మహ్మద్ కైఫ్



వడోదర వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అద్భుత ప్రదర్శన చేసిన విషయం తెలిసిందే. 91 బంతులు ఎదుర్కొని 93 పరుగులు చేసిన విరాట్.. తృటిలో సెంచరీని మిస్ చేసుకున్నాడు. ఆ సూపర్ నాక్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు కూడా దక్కింది. ఈ నేపథ్యంలో 93 పరుగులు చేశాడన్న ఆనందాన్ని పక్కన పెట్టి సెంచరీ చేయలేదనే బాధే అభిమానుల్లో ఎక్కువగా ఉందని టీమిండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ వెల్లడించాడు.'మ్యాచ్ సందర్భంగా ఓ పిల్లాడు గ్రౌండ్‌లో ప్లకార్డు పట్టుకున్న ఫొటో తెగ వైరల్ అయింది. దాని మీద.. 'కోహ్లీ సెంచరీ చేయకపోతే నేను వారం పాటు అన్నం తినను' అని రాసి ఉంది. విరాట్ కోహ్లీ ప్రస్తావన రాగానే.. అభిమానులు సెంచరీ గురించే చర్చిస్తున్నారు. ఇది కోహ్లీపై అభిమానులకున్న అంచనాలను సూచిస్తోంది. కోహ్లీ 93 పరుగులు సాధించాడు. మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడాడు. అయినప్పటికీ ఫ్యాన్స్ మాత్రం విరాట్ సెంచరీ చేయలేకపోయాడనే బాధ పడుతున్నారు' అని కైఫ్ అన్నాడు.

**సుందర్ బ్యాటింగ్‌కి ఎందుకొచ్చాడు..**న్యూజిలాండ్‌తో తొలి వన్డే సందర్భంగా గాయపడిన వాషింగ్టన్ సుందర్ బ్యాటింగ్‌కు రాకుండా ఉండాల్సిందని కైఫ్ అభిప్రాయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో అతడు ఏడు బంతులు ఎదుర్కొని ఏడు పరుగులు చేశాడు. 'మీకు గుర్తుందా.. కోల్‌కతా టెస్ట్‌లో శుభ్‌మన్ గిల్ గాయపడినప్పుడు, అతడు బ్యాటింగ్ చేయడానికి రాలేదు. అది చాలా హైస్కోరింగ్ గేమ్. ఆ మ్యాచ్‌లో గిల్ బ్యాటింగ్‌కు వచ్చి 20 నుంచి 30 పరుగులు చేసినా టీమిండియా గెలిచి ఉండేదని అభిమానులు భావించారు. కానీ టీమ్ మేనేజ్‌మెంట్ అతడి విషయంలో రిస్క్ తీసుకోలేదు. కానీ వాషింగ్టన్ సుందర్ విషయంలో మాత్రం దానికి విరుద్ధంగా జరిగింది. అది సరైన నిర్ణయం కాదని నా అభిప్రాయం. అతడి వల్ల వికెట్ల మధ్య కేఎల్ రాహుల్ పరుగులపై ప్రభావం పడింది. సుందర్ సరిగా పరిగెత్తలేకపోవడం వల్ల 2 రన్స్ రావాల్సిన చోట సింగిల్స్ మాత్రమే వచ్చాయి. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిచినా, వాషింగ్టన్ గాయం పెద్దదయ్యే ప్రమాదముంది' అని కైఫ్ అభిప్రాయపడ్డాడు.

## ఇది మేము ఆశించిన ఆరంభం కాదు..

## యూపీ వారియర్స్ కెప్టెన్ అసహనం



మహిళల ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా నవీ ముంబై వేదికగా సోమవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచులో యూపీ వారియర్స్ 9 వికెట్ల తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. యూపీ వారియర్స్ నిర్దేశించిన 144 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ ఒక వికెట్ కోల్పోయి 12.1 ఓవర్లలోనే ఛేదించింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై యూపీ కెప్టెన్ మెగ్ లానింగ్ స్పందించింది.

'ఇది(చిఖఒ 2026) మేం ఆశించిన ఆరంభం కాదు. ఒకటి లేదా రెండు విజయాలతో టోర్నీని ప్రారంభించాలనుకున్నాం. ఆర్సీబీ మాపై పూర్తిగా ఆధిపత్యం చెలాయించింది. ఈ ఓటమి ద్వారా మేం మెరుగుపర్చుకోవాల్సిన అంశాలు చాలానే ఉన్నాయనే విషయం అర్థమైంది. అయినా ఇక్కడ మంచి విషయం ఏంటంటే.. మ్యాచులు వెనువెంటనే ఉండటంతో ఈ ఓటమి నుంచి త్వరగానే బయటపడుతాం. బ్యాటింగ్‌లో మేం రాణించలేకపోయాం. ఆర్సీబీ(ఖీఅః)తో మేం ఆడింది అస్సలు మా ఆటే కాదు. చాలా ఎక్కువ డాట్ బాల్స్ ఆడాం. అందులో నేనేమీ మినహాయింపు కాదు. ఈ విషయంలో మేం చాలా మెరుగుపడాలి' అని లానింగ్ వెల్లడించింది.

**అవన్నీ వర్కౌట్ కాలేదు..**'వికెట్ కోసం చాలా శ్రమించాం. ఈ టోర్నీలో అత్యుత్తమ బౌలర్లలో శిఖా పాండే ఒకరు. ఆమె వైవిధ్యంగా బౌలింగ్ చేస్తుంది. కానీ ఈ సారి ఆమె ప్లాన్స్ ఏవీ వర్కౌట్ కాలేదు. కానీ మేం పుంజుకుంటాం. గ్రేస్ హారిస్ క్రీజులో సెట్ అయితే ఆమెను ఆపడం చాలా కష్టం. ఆమె పవర్ హిట్టర్. మంచి క్రికెటింగ్ షాట్స్ ఆడింది. ఆమె దూకుడుకు మేం అడ్డుకట్ట వేయలేకపోయాం' అని లానింగ్ చెప్పుకొచ్చింది.

## ఆస్ట్రేలియాకు బిగ్ షాక్.. హఠాత్తుగా వీడ్కోలు పలికిన కెప్టెన్..!

ఆస్ట్రేలియా మహిళా జట్టు కెప్టెన్ అలీసా హీలీ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. పదహారేళ్ల సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్టు ఆసీస్ సారథి ప్రకటించింది. స్వదేశంలో త్వరలో భారత జట్టులో సిరీస్ తర్వాత అన్ని ఫార్మాట్ల నుంచి వైదొలుగుతానని మంగళవారం అలీసా వెల్లడించింది. పొట్టి ప్రపంచకప్ కోసం ఆస్ట్రేలియా సన్నద్ధమవుతున్నందున తాను టీమిండియాతో జరుగబోయే టీ20 సిరీస్‌లో మాత్రం ఆడబోనని ఆమె స్పష్టం చేసింది. ఆసీస్ దిగ్గజ వికెట్ కీపర్ ఇయాన్ హీలీ మేనకోడలైన అలీసా హీలీ 19 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది. 2010లో న్యూజిలాండ్‌తో సిరీస్‌లో తను తొలి మ్యాచ్ ఆడింది. వికెట్ కీపర్‌గా, విధ్వంసక ఓపెనర్‌గా జట్టులో సుస్థిర స్థానం సంపాదించుకున్న హీలీ మూడేళ్ల క్రితం కెప్టెన్సీ చేపట్టింది.మేగ్ లానింగ్ వీడ్కోలు పలికిన తర్వాత బాధ్యతలు చేపట్టిన తన.. యాషెస్ సిరీస్‌లో 16-0తో ఇంగ్లండ్‌పై అద్భుతమైన విజయాల రికార్డు



నెలకొల్పింది. హీలీ సారథ్యంలో ఆస్ట్రేలియా టీ20 ప్రపంచకప్‌లో, నిరుడు భారత్‌లో ముగిసిన వన్డే వరల్డ్‌కప్‌లో సెమీస్ చేరింది. ఈ 16 ఏళ్లలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పటివరకూ ఈ వెటరన్ బ్యాటర్ 162 టీ20లు, 126 వన్డేలు, 11 టెస్టులు ఆడింది. వికెట్ల వెనకాల చురుకుగా కదులుతూ టీ20ల్లో 126 మందిని ఔట్ చేసింది.'త్వరలో భారత జట్టుతో ఆడబోయే సిరీసే నా కెరీర్లో చివరిది. సో.. మనసులో ఎన్నో భావోద్వేగాలు కలుగుతున్నాయి. నా దేశానికి ఆడడాన్ని ఇప్పటికీ ఇష్టపడుతున్నా. అయితే.. నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన నాలోని పోరాట స్ఫూర్తి ఇప్పుడు తగ్గిపోయింది. అందుకే.. వీడ్కోలుకు సమయం వచ్చేసిందని భావిస్తున్నా. ఈ ఏడాది పొట్టి ప్రపంచకప్‌లో నేను ఆడడం లేదు. సన్నద్ధతకు సమయం తక్కువ ఉన్నందునే ఈ నిర్ణయం తీసుకున్నా. స్వదేశంలో భారత్‌తో వన్డే, ఏకైక టెస్టులో కెప్టెన్సీ వహించి నా కెరీర్‌ను ఘనంగా ముగించాలని అనుకుంటున్నా.నేను కచ్చితంగా నా సహచరులను మిస్ అవుతాను. వారితో కలిసి టీమ్ సాంగ్ పాడుతూ ఇన్నింగ్స్ ఆరంభించడం వంటివి మిస్ అవుతాను. ఆస్ట్రేలియా తరఫున ఆడడం నాకు జీవితంలో దక్కిన అత్యంత గొప్ప గౌరవం. బంగారం, ఆకుపచ్చ రంగు జెర్సీలో చివరి సిరీస్ ఆడబోతున్నందుకు గర్వంగా ఉంది' అని హీలీ తన రిటైర్మెంట్ వార్తను వెల్లడిస్తూ భావోద్వేగానికి లోనైంది. క్రికెట్ ఆస్ట్రేలియా సీఈఓ టాడ్ గ్రీన్‌బెర్గ్ మహిళా క్రికెట్‌పై చెరగని ముద్ర వేసిన హీలీని ప్రశంసించాడు. మైదానం లోపలా, వెలుపలా యువతరాన్ని ప్రభావితం చేసేలా నడుచుకున్న ఆమెను 'ఆల్‌టైమ్ గ్రేట్ క్రికెటర్లలో ఒకరి'గా అభివర్ణించాడు.నిరుడు భారత గడ్డపై జరిగిన వన్డే ప్రపంచకప్‌లో రెండు శతకాలు బాదిన హీలీని మహిళల ప్రీమియర్ లీగ్ వేలంలో భారీ ధర పలుకుతుందని అందరూ ఊహించారు.

## ధనశ్రీతో రియాలిటీ షో.. ఆ వార్తలను ఖండించిన చాహల్



టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్-ధన శ్రీతో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే వీరిద్దరూ కలిసి ఒక రియాలిటీ షో చేయనున్నారని.. విడాకుల తర్వాత ఒకే వేదికపై కలిసి కనిపించనున్నారని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఫిబ్రవరి 1 నుంచే ఆ షో ప్రారంభం కానుందని వార్తలు చక్కర్లు కొడుతుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో చాహల్ స్పందించాడు. ఆ వార్తల్లో నిజం లేదని కొట్టి పారేశాడు.'నేను ఏ రియాలిటీ షోలో పాల్గొనడం లేదు. నాపై వస్తున్న వార్తల్లో నిజం లేదు. ఇవన్నీ పుకార్లు మాత్రమే. ఆ షోతో నాకు నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆ రియాలిటీ షోకు సంబంధించి చర్చలూ, ఒప్పందాలు లేవు. ఇలాంటి పుకార్లను ఏ మీడియా కూడా ప్రచారం చేయొద్దు. ఇలాంటి వార్తలను నెటిజన్లు నమ్మకండి' అని ఇన్‌స్టా స్టోరీలో పేర్కొన్నాడు.ఇదిలా ఉండగా.. ఐపీఎల్ 2026(ఎఖఒ)లో చాహల్ మళ్లీ మైదానంలోకి దిగనున్నాడు. ఐపీఎల్ 2025 వేలంలో రూ.18 కోట్ల భారీ ధరకు అతడిని కొనుగోలు చేసిన పంజాబ్ కింగ్స్, ఈ సారి మళ్లీ రిటైన్ చేసుకుంది. 2024లో ఐపీఎల్ చరిత్రలో 200 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచిన చాహల్.. టీ20 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకుని భారత్‌కు మరోసారి టైటిల్ అందించడంలో భాగమయ్యాడు.

## రో-కో నన్ను 'చోటా చీకూ' అని పిలిచారు

### విరాట్ పోలికలతో ఉన్న బాలుడు



వడోదర వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే మ్యాచ్‌కు ముందు జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. కొంత మంది పిల్లలు ఆటగాళ్లను చూడటానికి గ్రౌండ్‌కు వచ్చారు. అందులో అచ్చం చిన్ననాటి కోహ్లీలా ఉన్న ఓ చిన్నారి విరాట్‌ను కలిశాడు. విరాట్ కూడా ఆ బాలుడికి ఆటోగ్రాఫ్ ఇచ్చాడు. అతడు తనలా ఉన్న విషయాన్ని కోహ్లీ కూడా గుర్తించి.. ఆ విషయాన్ని రోహిత్‌తో కూడా పంచుకున్నాడు. రో-కో ఇద్దరూ ఆ బాలుడిని చోటా చీకూ అని పిలిచారు. రో-కోతో ఆ చిన్నారి దిగిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. తాజాగా ఆ అబ్బాయి తనతో విరాట్ ఏం మాట్లాడాడో.. సోషల్ మీడియా వేదికగానే పంచుకున్నాడు.'నేను కోహ్లీని పేరు పెట్టి పిలిచా. నేను పిలిచిన తర్వాత.. కాసేపట్లో నీ దగ్గరకు వస్తాను అని నాతో అన్నాడు. తర్వాత రోహిత్ శర్మ(ఖీసీస్త్రతిబి వాస్త్రజీతీఎజీ ) వైపు తిరిగి.. 'నా డూప్లికేట్‌ను చూడు. అతడు అక్కడ కూర్చుని ఉన్నాడు' అన్నాడు. అప్పుడు వారిద్దరూ నన్ను చోటా చీకూ అని పిలిచారు' అని ఆ బాలుడు తన ముద్దుముద్దు మాటలతో ఆ రోజు జరిగిన సంఘటనను వీడియోలో వివరించాడు. ప్రస్తుతం అది కూడా వైరల్‌గా మారింది. అయితే ఆ బుడ్డోడి పేరు, ఊరు తదితర వివరాలేవీ వీడియోలో లేవు.


## క్యాసినోలో క్రికెటర్లు.. ప్రదర్శన కంటే వివాదాలకే ప్రాధాన్యత!

యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాపై 4-1 తేడాతో ఇంగ్లండ్ ఘోర పరాభవం చవి చూసిన విషయం తెలిసిందే. ఈ ఓటమి కంటే కూడా జట్టు క్రమశిక్షణ, ఆటగాళ్ల ప్రవర్తనకు సంబంధించిన వార్తలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. నాలుగో టెస్టుకు ముందు ఇంగ్లండ్ ఆటగాళ్లు మద్యం మత్తులో ఉన్న ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, హెడ్ కోచ్ మెకల్లమ్ మధ్య కూడా తీవ్రస్థాయిలో విభేదాలు వచ్చాయని వార్తలు వస్తున్నాయి. ఏదేమైనప్పటికీ ఆస్ట్రేలియా పర్యటనలో ఇంగ్లండ్ జట్టు.. ప్రదర్శన కంటే వివాదాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆటగాళ్లు మైదానంలో కంటే క్యాసినో టేబుళ్ల వద్దే ఎక్కువ సమయం గడిపినట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. తమ బజ్‌బాల్‌తో హడలెత్తించిన ఇంగ్లండ్.. ఈ పరిస్థితికి దిగజారడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**క్యాసినోలో మకాం!**ఇంగ్లండ్ జట్టు బస చేసిన హోటల్.. ఓ విలాసవంతమైన క్యాసినో కాంప్లెక్స్. ఆటగాళ్లు పదేపదే క్యాసినోకు వెళ్తూ, మద్యం తాగుతూ అభిమానుల కంటపడ్డారు. బాక్సింగ్ డే టెస్టుకు ముందు యువ ఆటగాడు జాకబ్ బెథెల్ వేపింగ్ చేస్తూ కెమెరాకు చిక్కగా.. ఓపెనర్ డకెట్ మద్యం మత్తులో కనీసం టాక్సీ కూడా ఎక్కలేనంత స్థితిలో ఉన్న వీడియో వైరల్ అయ్యింది. కొందరు ఆటగాళ్లు వరుసగా ఆరు రోజుల పాటు మద్యం తాగినట్టు సమాచారం. ఇది వారి ఫిట్‌నెస్, ఆటపై తీవ్ర ప్రభావం చూపిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**వీళ్లకి ఏమైందసలు..?**ఇంగ్లండ్.. ఆస్ట్రేలియా గడ్డపై యాషెస్ సిరీస్ కోల్పోయింది. ఆటగాళ్లలో పెరిగిన మద్యం అలవాట్లు, జూదం, మేనేజ్‌మెంట్ మధ్య సమన్వయ లోపం వల్ల ఇంగ్లండ్ క్రికెట్ జట్టు వరుస ఓటములను చవి చూస్తోంది. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ఇంగ్లండ్ క్రికెట్ భవిష్యత్తుపై పలు ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ వైఫల్యం తర్వాత హెడ్ కోచ్ మెకల్లమ్ పదవి నుంచి తప్పుకోవాల్సి వస్తుందన్న వార్తలు వస్తున్నాయి.






# రాజాసాబ్ మూడు రోజుల కలెక్షన్స్: బాక్సాఫీస్ వద్ద ప్రస్తుత పరిస్థితి ఇది!




సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ ప్రయాణం ఊహించని విధంగా సాగుతోంది. సినిమా విడుదలైన సమయం నుండి సాధారణ ప్రేక్షకుల నుండి మిక్స్‌డ్ రియాక్షన్స్ వస్తున్నప్పటికీ వసూళ్ల పరంగా మాత్రం ఒక రకమైన నిలకడ కనిపిస్తోంది. ముఖ్యంగా పండుగ సెలవులు కావడంతో థియేటర్ల వద్ద ప్రేక్షకు సంఖ్య స్థిరంగా ఉండటం గమనార్హం. సినిమా యూనిట్ రిలీజ్ చేసిన పోస్టర్ ప్రకారం ఈ సినిమా మొదటి మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 183 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించినట్లు తెలుస్తోంది. మిక్స్‌డ్ టాక్ నడుస్తున్నప్పటికీ ఈ స్థాయి వసూళ్లు రావడం ట్రేడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేవలం ఇండియాలోనే ఈ చిత్రం మూడు రోజులకు గాను రూ. 150 కోట్ల గ్రాస్ రాబట్టినట్లు అంచనా. ఇక మూడో రోజు వసూళ్ల విషయానికి వస్తే ఆదివారం కావడంతో దేశవ్యాప్తంగా రూ. 22.6 కోట్ల వరకు వసూళ్లు వచ్చాయని చెబుతున్నారు. బాక్సాఫీస్ వద్ద ఉన్న పోటీతో సంబంధం లేకుండా కలెక్షన్లు హోల్డ్‌లో ఉండటం విశేషం. సినిమా కంటెంట్‌పై భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ ఓపెనింగ్ వీకెండ్ లో ఈ స్థాయి అంకెలు నమోదు కావడం బాక్సాఫీస్ వద్ద సినిమా పట్టును సూచిస్తోంది. ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా రాజాసాబ్ తన ఉనికిని చాటుకుంటోంది. మొదటి మూడు రోజుల్లో విదేశీ మార్కెట్ నుండి సుమారు రూ. 31.80 కోట్ల గ్రాస్ వసూళ్లు వచ్చినట్లు అంచనా. ముఖ్యంగా నార్త్ అమెరికాలో ఈ సినిమా లెక్కలు కూడా వైరల్ అవుతున్నాయి. అక్కడ ఇప్పటికే 2.2 మిలియన్ డాలర్ల గ్రాస్ మార్కును దాటినట్లు చిత్ర బృందం అధికారికంగా పోస్టర్ ద్వారా వెల్లడించింది. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద సినిమా ఒక సాధారణ టెంపోలో సాగుతోంది. సంక్రాంతి సెలవులు ముగిసే వరకు ఇదే రకమైన హోల్డ్ కొనసాగితే నిర్మాతలకు లాభమే. టాక్ ఎలా ఉన్నా సరే వసూళ్లలో పెద్దగా డ్రాప్ కనిపించకపోవడం సినిమాకు ఒక సానుకూల అంశం. సెలవుల తర్వాత కూడా ఇదే నిలకడ కొనసాగుతుందా లేదా అనేది వేచి చూడాలి. ఏదేమైనా 'ది రాజా సాబ్' మూడు రోజుల కలెక్షన్స్ చూస్తుంటే సినిమా బాక్సాఫీస్ వద్ద తన పోరాటాన్ని కొనసాగిస్తున్నట్లు అర్థమవుతోంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం బ్రేక్ ఈవెన్ అవ్వాలంటే మరికొంత స్పీడ్ పెంచాల్సి ఉంది. పండుగ వాతావరణం ముగిసిన తర్వాత సినిమా అసలైన స్టామినా ఏంటనేది స్పష్టమవుతుంది. రాబోయే రోజుల్లో మిగతా సినిమాల పోటీని తట్టుకుని ఈ వసూళ్లు ఎక్కడ ఆగుతాయో చూడాలి.




## మెగాస్టార్‌కు థియేటర్ల కష్టం.. యూఎస్‌ఏలో ఫ్యాన్స్ అసంతృప్తి!



మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదలై సాలిడ్ టాక్ సొంతం చేసుకుంటోంది. సంక్రాంతి పండుగ కావడంతో బాక్సాఫీస్ వద్ద మెగా సందడి కనిపిస్తోంది. అయితే ఈ క్రమంలో అమెరికాలోని తెలుగు కమ్యూనిటీ నుంచి ఒక చిన్న అసంతృప్తి వ్యక్తమవుతోంది. మెగాస్టార్ సినిమా అంటేనే యూఎస్‌ఏలో భారీ స్థాయిలో విడుదలవుతుందని ఆశిస్తారు కానీ ఈసారి మాత్రం చాలా నగరాల్లో థియేటర్ల పంపిణీ ఆశించిన స్థాయిలో లేదని తెలుస్తోంది. ముఖ్యంగా తెలుగువారు ఎక్కువగా ఉండే కొన్ని ప్రాంతాల్లో కూడా స్థానికంగా ఉన్న థియేటర్లలో ఈ సినిమా అందుబాటులో లేకపోవడం అభిమానులను నిరాశకు గురి చేస్తోంది. న్యూయార్క్ వంటి ప్రధాన నగరాల్లో కూడా అందుబాటులో ఉన్న థియేటర్లలో ఈ సినిమా లేకపోవడంతో వేరే ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని సమాచారం. స్థానిక థియేటర్లలో సినిమా లేకపోవడం వల్ల మెగాస్టార్ మ్యాజిక్ మిస్ అవుతున్నామని కొందరు నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా పెద్ద హీరోల సినిమాలు వచ్చినప్పుడు యూఎస్‌ఏలోని ప్రతి ప్రధాన థియేటర్లోనూ సందడి ఉంటుంది. కానీ ఈ సినిమా విషయంలో పంపిణీ సరిగ్గా జరగలేదా అనే సందేహం కలుగుతోంది. సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తున్న తరుణంలో ఇంకా ఎక్కువ థియేటర్లను పెంచే అవకాశం ఉందని కొందరు ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని స్థానిక థియేటర్లలో కూడా షోలు వేస్తే బాక్సాఫీస్ వద్ద సినిమా మరింత జోరు పెంచడం ఖాయం.అభిమానులు కూడా తమకు వీలైనంత త్వరగా స్థానిక థియేటర్లలో ఈ సినిమాను అందుబాటులోకి తీసుకురావాలని సోషల్ మీడియాలో కోరుతున్నారు. మెగాస్టార్ సినిమాను వెండితెరపై చూసే అవకాశాన్ని కేవలం థియేటర్స్ దొరకలేక మిస్ చేసుకోవడం ఫ్యాన్స్‌కు ఇబ్బందిగా ఉంది. అమెరికాలో ఉన్న మెగా అభిమానులు తమ ఇంటికి దగ్గరగా ఉన్న థియేటర్లలో సినిమా లేకపోవడంతో గంటల కొద్దీ ప్రయాణం చేసి వేరే ఊర్లకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా సెలవుల సమయంలో కుటుంబంతో కలిసి సినిమాను చూడాలనుకునే వారికి ఇది పెద్ద అడ్డంకిగా మారింది. ఈ సమస్యను త్వరగా పరిష్కరించి అన్ని ఏరియాల్లో షోలు వేస్తే కలెక్షన్ల పరంగా కూడా సినిమాకు పెద్ద ప్లస్ అవుతుంది. ప్రస్తుతానికి సినిమా ఉన్న థియేటర్లలోనే హౌస్ ఫుల్ బోర్డులతో సందడి కనిపిస్తోంది. లాంగ్ రన్ లో ఈ సినిమా మంచి వసూళ్లను సాధించాలంటే ప్రతి ఏరియాలోనూ షోలు అందుబాటులో ఉండటం ఒక్కటే మార్గం. పంపిణీదారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే అన్ని నగరాల్లోని లోకల్ థియేటర్లలో అదనపు స్క్రీన్లను కేటాయిస్తారని మెగా అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## సీక్రెట్ చెప్పేసిన అనీల్ రావిపూడి!

సినిమా ప్రచారానికి దూరంగా ఉండే లేడీ సూపర్ స్టార్ నయనతారను దర్శకుడు అనీల్ రావిపూడి 'ఎమ్ ఎస్ జీ' ప్రచారానికి తీసుకు రావడం ఎంత సంచలనమైందో తెలిసిందే. దశాబ్దంనర కాలంగా నటనకే పరిమితమైన నయనతారను ప్రచారానికి ఎలా ఒప్పించాడంటూ? నెట్టింట పెద్ద ఎత్తున డిబేట్ సైతం నడిచింది. చిరంజీవి కారణంగా అంగీకరించిందా? అన్న సందేహాలు కూడా ఉన్నాయి. పెద్దాయన మాట కాదనలేక అనీల్ ఒప్పించాడా? లేక నేరుగా చిరంజీవే మాట్లాడి ఒప్పించారా? అని కూడా చిరంజీవి ప్రీ రిలీజ్ ఈవెంట్ లో అనీల్ ఉద్దేశించి మాట్లాడే వరకూ కూడా చర్చ జరిగింది.అదే ఈవెంట్ వేదికగా నయనతారను ప్రచారంలో భాగం చేయడానికి అసలు కారకుడు అనీల్ అని తేలిపోయింది. అప్పటి నుంచి స్ట్రిక్ట్ గా ఉండే నయనతారు ఎలా ఒప్పించాడు? పెద్ద సినిమా డైరెక్టర్లనే లైట్ తీసుకుంది. చివరికి పాన్ ఇండియా సినిమా చేసిన అట్లీ వల్ల కూడా కాలేదు. అలాంటింది అనీల్ వల్ల ఎలా సాధ్యమైందని ఇండస్ట్రీ అంతా బుర్ర పీక్కున్నంత పని చేసింది. చివరికి చిరంజీవి కూడా ఆ కిటుకు ఎంటో చెప్పవయ్యా? అంటూ చమత్కరించడం అంతే ఆసక్తికరం. తాజాగా ఆ సీక్రెట్ ఏంటో అనీల్ రివీల్ చేసాడు. ఒక్కో సినిమాకు ఒక్కో వైబ్ ఉంటుందన్నాడు. ప్రతీ దర్శకుడు హీరో, హీరోయిన్లకు కథ చెబుతాడు. కానీ వాళ్లను మనం ఎలా ట్రీట్ చేసామన్నదే ముఖ్యమన్నాడు. మన ప్రవర్తను బట్టే వాళ్లు కూడా మారుతుంటారన్నాడు.' నేను అందిరితో కలిసిపోతాను. ప్రతీ ఆర్టిస్ట్ ను కంపర్ట్ బుల్ గా చూసుకుంటాను. చిన్న చిన్న ఆర్టిస్టులు కూడా వచ్చి నా భుజంపై చేయి వేసి మాట్లాడుతారు. అంతలా వాళ్లతో కలిసిపోతాను. మనం జెన్యూన్ గా అడిగినప్పుడు మనతో ఉన్న బాండింగ్ ని బట్టి వాళ్లు రియాక్ట్ అవ్వడం ఉంటుందన్నాడు. 'మన మాటకి విలువ ఇస్తారా? లేదా? అన్నది అక్కడే తెలుస్తుందన్నాడు.నయనతార చాలా నిజాయితీగా పని చేస్తారన్నారు. తాను నటించే సినిమాలకు వందశాతం న్యాయం చేస్తారు.



## రాజాసాబ్ బాక్సాఫీస్.. అమెరికా లెక్క ఎంత?

సంక్రాంతి రేసులో నిలిచిన రెబల్ స్టార్ ప్రభాస్ 'ది రాజా సాబ్' రిలీజ్ కి ముందు మంచి హైప్ క్రియేట్ చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా విడుదలైనప్పటి నుండి మిశ్రమ స్పందన కనిపిస్తున్నప్పటికీ వసూళ్ల పరంగా మాత్రం పర్వాలేదు అనేలా వెళుతోంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా ఈ చిత్రం నిలకడగా రాణిస్తోంది. టాక్ తో సంబంధం లేకుండా బాక్సాఫీస్ వద్ద వసూళ్లు రావడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ముఖ్యంగా నార్త్ అమెరికా బాక్సాఫీస్ వద్ద 'ది రాజా సాబ్' డీసెంట్ కలెక్షన్స్ అందుకుంటోంది. మేకర్స్ లేటెస్ట్ గా విడుదల చేసిన పోస్టర్ ప్రకారం ఈ సినిమా అక్కడ వి2.2 మిలియన్ డాలర్ల పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. పండుగ సీజన్ కావడంతో అక్కడ ఉన్న తెలుగు ప్రేక్షకులు ఈ సినిమాను చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రభాస్ క్రేజ్ వల్లే ఈ స్థాయిలో వసూళ్లు వస్తున్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా సినిమా కలెక్షన్లు నిలకడగా ఉన్నాయి. సాధారణంగా మిక్స్ డ్ రియాక్షన్ అందుకున్న సినిమాలు రెండో రోజు నుంచి డ్రాప్ అవుతుంటాయి కానీ రాజా సాబ్ విషయంలో అలా జరగడం లేదు. సంక్రాంతి సెలవులు కావడం సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్ల వైపు మొగ్గు చూపుతుండటంతో బాక్సాఫీస్ వద్ద వసూళ్లు స్థిరంగా సాగుతున్నాయి. నార్త్ అమెరికాలో ఈ సినిమాకు సంబంధించిన అన్ని రకాల పాస్‌లను కూడా ఎనేబుల్ చేసినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. దీనివల్ల రాబోయే రోజుల్లో అక్కడ వసూళ్లు ఇంకా నిలకడగా ఉండే అవకాశం ఉంది. ఇప్పటికే వి2.2 మిలియన్ డాలర్లు దాటేసిన ఈ చిత్రం లాంగ్ రన్‌లో మరిన్ని వసూళ్లు సాధిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఓవర్సీస్ పంపిణీదారులు కూడా ఈ కలెక్షన్ల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి 'ది రాజా సాబ్' తన బాక్సాఫీస్ ప్రయాణాన్ని చాలా బ్యాలెన్స్‌డ్‌గా కొనసాగిస్తోంది. మిశ్రమ స్పందన ఉన్నా సరే ప్రభాస్ స్టామినాతో కలెక్షన్స్ ఈ విధంగా వస్తున్నట్లు తెలుస్తోంది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**